అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 03 ఆగస్టు 2022 పేజీలు : 04

ఘనంగా హర్ ఘర్ తిరంగా....

- 60 అడుగుల జాతీయ జెండాతో భారీ ర్యాలీ
- ఘనంగా పింగళివెంకయ్య, బళ్ళారి రాఘవ జయంతి వేడుకలు

60 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ దృశ్యం

కలెక్టరేట్ ఎదుట జాతీయ జెండాను రెపరెపలాడిస్తున్న విద్యార్థినులు

పింగళి వెంకయ్య, బళ్ళారి రాఘవ చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న డిఆర్ఓ గంగాధర్ గౌడ్ దృశ్యం

శ్రీసత్యసాయిజిల్లా, ఆగస్టు 02, ప్రభాతవార్త ప్రతినిధి:

అజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో హర్‌ఘర్ తిరంగా కార్యక్రమాలు అధికారులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, జాతీయ జెండా రూపకర్త అయిన దివంగత పింగళి వెంకయ్య 146వ జయంతి మరియు తెలుగు నాటక రంగ ప్రముఖులు బళ్ళారి రాఘవ 142వ జయంతి వేడుకలను కలెక్టరేట్ కార్యాలయ వర్గాలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు సంయుక్తంగా మంగళవారం ఘనంగా నిర్వహించారు. తొలుత స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద పింగళి వెంకయ్య, బళ్ళారి రాఘవల చిత్రపటాలను ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి త్యాగాలను స్మరిస్తూ డిఆర్ఓ గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ, భారత ప్రధాని నరేంద్రమోడి దేశ ప్రజలందరికీ ఆగస్టు 2వ తేది నుండి 15వ తేది వరకు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా ఆజాదికా అమృత్ మహోత్సవ్ అనేక రకాల కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపు ఇవ్వడం జరిగిందన్నారు.కావున 02వ తేదినుండి 15వ తేది వరకు ప్రతి ఒక్కరూ తమ ఇళ్ళపై జాతీయ జెండాను ఎగురవేయాలని ఆయన కోరారు. నేటి యువత దేశ భక్తి పెంపొందించుకోవాలని, దేశ స్వాతంత్రం కోసం అనేక మంది మహనీయులు తమ ప్రాణాలను ఫణంగా పెట్టి పోరాడిన విషయం మరువరాదన్నారు. అటువంటి వారిలో పింగళి వెంకయ్య, బళ్ళారి రాఘవ లాంటి మహనీయుల త్యాగలు మనకు స్ఫూర్తిదాయకమన్నారు. సమిష్టి కృషితోనే దేశ, రాష్ట్ర ప్రగతి సాధ్యమని, అందుకు ప్రతి ఒక్కరూ నడుంబిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ తుంగ ఓబుళపతి, వుడా ఛైర్‌పర్సన్ లక్ష్మినరసమ్మ, ఆర్‌డిఓ భాగ్యరేఖ, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, మున్సిపల్ కమీషనర్ వెంకటరామిరెడ్డి, వైస్ ఛైర్మన్‌లు, కౌన్సిలర్లు, అధికారులు, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, స్వచ్ఛంధ సేవ సంస్థలు, పుట్టపర్తి, ఎనుములపల్లి, బుక్కపట్నం పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు, పుట్టపర్తిలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, హాస్టల్ విద్యార్థులు, ఉభయ జిల్లాల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సాయిలీల, నెడ్‌కాప్ డైరెక్టర్ మాధవరెడ్డి, పట్టణ సిఐ బాలసుబ్రమణ్యం, పలువురు పిఇటిలు, డ్వాక్రా మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

కళలు, కళాకారులను ప్రోత్సహించాలి

- బళ్లారి రాఘవ కళాసేవ మరువలేనిది - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

కళాకారులను సత్కరిస్తున్న ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, ఆగస్టు 2 ప్రభాతవార్త

కళలను, కళాకారులను ప్రోత్సహించాలని అందుకు అవసరమైన ప్రణాళికలు తయారు చేయాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. బళ్లారి రాఘవ జయంతిని పురస్కరించుకుని మంగళవారం స్థానిక లలిత కళాపరిషత్‌లో బళ్లారి రాఘవ అవార్డులప్రధానోత్సవాన్ని నిర్వహించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి బళ్లారి రాఘవ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, రాష్ట్ర నాటక అకాడమి ఛైర్మన్ చామలూరు హరిత, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. బళ్లారి రాఘవ సమాజం కోసం వరితపించి తన ఆదాయాన్ని సైతం కళా రంగం కోసం ఖర్చు చేశారని గుర్తు చేశారు. సమాజంలో మార్పు కోసం కళాకారులు ప్రయత్నం చేశారన్నారు. బళ్లారి రాఘవ తన కళ ద్వారా మహాత్మా గాంధీజీతో సైతం ప్రశంసలు పొందారని, ఎందరిలోనో స్ఫూర్తి నింపారని కొనియాడారు. కళలపట్ల కళాకారుల పట్ల చిన్నర చూపు తగదని వారిసేవలను గుర్తించాలని సూచించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కళలు, కళాకారులను గుర్తించాలన్న సంకల్పంతో నాటక అకాడమిని సైతం ఏర్పాటు చేసి మన జిల్లాకు చెందిన చామలూరు హరితను ఛైర్మన్‌గా నియమించారన్నారు. లలిత కళాపరిషత్ అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో లలితకళాపరిషత్ అధ్యక్షులు వెంకట సుబ్బయ్య, కార్యదర్శి పద్మజ, దిశ డిఎస్పీ శ్రీనివాసులతోపాటు పలువురు కళాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు కళాకారులకు బళ్లారి రాఘవ అవార్డులను ప్రధానం చేసి పూలమాలలు, శాలువాలతో సత్కరించారు.

తప్పు ఎవరిది

- అధికారుల ఆదేశాలతో విఎఎ బలి
- విచారణ చేయకుండానే చర్యలు తీసుకున్న వైనం
- కందికాపుల ఆర్‌బికె విఎఎ సస్పెన్షన్

పుట్లూరు, ఆగస్టు 2 ప్రభాతవార్త

తన పై అధికారుల ఆదేశాలు శిరసా వహించినందుకు ఓ ఆర్‌బికె సిబ్బంది బలి అయిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా వున్నాయి. మండలంలో మొత్తం 17 గ్రామ రెవెన్యూ గ్రామాలుండగా 13 ఆర్‌బికె కేంద్రాలున్నాయి. కాగా కందికాపుల ఆర్‌బికె పరిధిలోకి 3 రెవెన్యూ గ్రామాలు వుండగా పంటసాగు విస్తీర్ణం దాదాపు 8 వేల ఎకరాలు పైగానే వుంటుంది. ఈ విస్తీర్ణం ఒక్కరే ఈ క్రాప్ బుకింగ్, రైతులకు ఇతర సేవలు అందించాలంటే కత్తిమీద సాములాంటిది. 2021-22 ఖరీఫ్ సీజన్‌లో రైతులు వివిధ రకాల పంటలు సాగుచేశారు. సాగుచేసిన పంటల వివరాలు ముందుగా ఆర్‌బికెలో పేర్లు నమోదు చేసుకున్న తరువాత వాటిని రిజిస్ట్రేషన్ చేయించిన తరువాత వాటిని ఈ క్రాప్ బుకింగ్, ఈకెవైసి చేయించుకోవాలి, కాగా కందికాపుల ఆర్‌బికె పరిధిలో రెవెన్యూ గ్రామాలు అధికంగా ఉండడం, సాగు విస్తీర్ణం ఎక్కవగా వుండడంతో క్రాప్‌బుకింగ్, ఇతర సేవలు అందించడం చాలా కష్టమవుతోందని మండల వ్యవసాయాధికారి ఎడిఎకు విన్నవించుకున్నారు. స్పందించిన అధికారులు కందికాపుల ఆర్‌బికె వారి లాగిన్ ద్వారా కడవకల్లు, అర్కటివేముల, పుట్లూరు ఆర్‌బికె సిబ్బంది ఆయా పరిధిలోని రైతులకు సేవలు అందించాల్సిందిగా గత ఏడాది సెప్టెంబర్ 14న వ్యవసాయాధికారి, నవంబర్ 10న తాడిపత్రి ఎడిఎ ఆదేశాల జారీ ఇవ్వడం జరిగింది. కాగా ఒక్కరి లాగిన్ నలుగురు సిబ్బంది ఉపయోగించి రైతులకు సంబంధించిన ఈ క్రాప్ బుకింగ్, ఇన్సూరెన్స్ జాబితా తయారు చేయడం వల్లనే ఈ సమస్య తలెత్తిందని ఉన్నతాధికారులకు మొరపెట్టుకున్నా తనపై చర్యలు తీసుకున్నారని పక్కీరప్ప ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ తప్పు ఎవరుచేశారో కానీ 2021 ఖరీఫ్‌సీజన్‌లో పంటలు సాగుచేసి నష్టపోయిన రైతులకు వైఎస్ఆర్ ఉచిత పంటల బీమా పథకం కింద ఇన్సూరెన్స్ కోల్పోవాల్సి వచ్చింది. కాగా ఈ విషయంపై సంబంధిత విఎఎపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని రైతులు జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయాలను ఉన్నతాధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేయకుండా ఒక్కరినే బలి పశువును చేయడం పలు విమర్శలకు దారి తీస్తోంది. ఏది ఏమైనా జిల్లా అధికారులు పూర్తి స్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటే బాగుంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

సమగ్ర వివరాలతో సమావేశాలకు రారా..?

- ఒక్కొ సమావేశానికి ఒక్కొ అధికారి వస్తే సమస్యలు ఏ విధంగా పరిష్కారం అవుతాయి
- జడ్పి స్టాండింగ్ కమిటీ సమావేశంలో చైర్మన్ బోయ గిరిజమ్మ

జడ్పి సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

అనంతపురం సిటీ, ఆగస్టు 2 ప్రభాతవార్త

ఉమ్మడి జిల్లాకు సంబంధించిన జడ్పి స్టాండింగ్ కమిటీ సమావేశానికి సమగ్ర వివరాలతో అధికారులు రాకుంటే ఎలా అని అధికారుల తీరుపై జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ అసహనం వ్యక్తం చేశారు. జిల్లా పరిషత్ ఆర్థిక, ప్రణాళిక పనులు స్థాయి సంఘం సమావేశాన్ని జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన స్థాయి సంఘం సమావేశంలో జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌అండ్‌బి పనులపై వివరించిన సమీక్షలో గత స్టాండింగ్ కమిటీ సమావేశంలో కళ్యాణదుర్గం రోడ్డు మరమ్మత్తులపై చేసిన సూచనలు ఏమయ్యాయని అధికారులను ప్రశ్నించారు. దీనిపై గత సమావేశానికి వేరే అధికారి వచ్చారని సంబంధిత శాఖ ఇఇ సమాధానం ఇవ్వడంతో ఒక్కొ సమావేశానికి ఒక్కొ అధికారి వస్తే సమస్యలు ఎలా గుర్తిస్తారని ఆమె ప్రశ్నించారు. ఒక వేళ వేరే అధికారి సమావేశానికి వచ్చే పరిస్థితి ఉంటే గత సమావేశ నిర్ణయాలను తెలుసుకుని రావాలని ప్రశ్నించారు. సమస్యల పరిష్కారం దిశగా చర్యలు తీసుకోరా.. సరైన సమాచారం లేకుండా వస్తే ఎలా అని అసహనం వ్యక్తం చేశారు. జడ్పి స్టాండింగ్ కమిటీ సమావేశాలు అన్నది ఉమ్మడి జిల్లాకు సంబంధించిన సమావేశాలని, ఒకరిపై ఒకరు నెపం నెట్టుకోవడం సమంజసం కాదని సూచించారు. సరైన సమాచారంతో సమావేశానికి రావాలని ఇకపై అన్ని శాఖల అధికారులు హాజరయ్యేలా చూడాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా గోరంట్ల జడ్పిటిసి జయరామ్ నాయక్ మాట్లాడుతూ.. గోరంట్ల వద్ద చిత్రావతిపై నిర్మిస్తున్న బ్రిడ్జి కోతకు గురవుతోందని, దాని పటిష్టతకు చర్యలు తీసుకోవాలని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. పెనుకొండ జడ్పిటిసి గుట్టూరు శ్రీరాములు మాట్లాడుతూ.. పలు ప్రభుత్వ భవనాల పనులు కాంట్రాక్టర్ ప్రారంభించి పనులు చేయడం లేదని త్వరితగతినపనులు చేయించేలా చూడాలని సూచించారు. ఉపాధిహామీ నిధుల ద్వారా జిల్లా పరిషత్ సభ్యులు చేపడుతున్నసిమెంట్ రోడ్లకు సిమెంట్ వచ్చే నెలలో ఇస్తామని ప్రతి సమావేశంలోనూ చెబుతున్నారు తప్పా నెలలు గడుస్తున్నా సిమెంట్ ఇవ్వడం లేదని జడ్పిటిసి సభ్యులు చేసిన సూచనలపై జడ్పి చైర్మన్ మాట్లాడుతూ.. అధికారులు పూర్తి స్థాయి నివేదికలను ఉన్నతాధికారులకుపంపాలని పదేపదే అవే సమాధానాలు చెబితే ఎలాఅని ప్రశ్నించారు. త్వరితగతిన సిమెంట్ మంజూరు చేయించి పనులు ప్రారంభించేలా చూడాలని ఆదేశించారు. అదే విధంగా ప్రతి మండల కేంద్రంలోనూ ఆర్‌ఓ వాటర్‌ప్లాంట్ ఏర్పాటును సైతం తొందరగాచూడాలని అధికారులకు సూచించారు. పారిశుద్ధ్యం మెరుగునకు పంచాయితీల్లో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు డిపిఓ ప్రభాకర్‌రావు పేర్కొన్నారు. సమావేశంలో జడ్పి సిఇఓ భాస్కర్‌రెడ్డితోపాటు పలు శాఖల అధికారులు, పలువురు జడ్పిటిసిలు పాల్గొన్నారు.

అధికారుల తప్పిదంతో నీట మునిగిన పంటలు

- 80 ఎకరాల్లో వివిధ పంటల్లో భారీగా చేరిన వర్షపు నీరు

నీట మునిగిన దానిమ్మ పంట

మడకశిర టౌన్, ఆగస్టు 2 ప్రభాతవార్త

మడకశిర చెరువు నుంచి కింది చెరువులకు ప్రవహిస్తున్న వంకకు కల్వర్టు నిర్మించకపోవడంతో రైతుల చేతికి వచ్చిన పంటలు నీట మునిగాయి. గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాల కారణంగా చెరువులోని నీరు భారీగా ప్రవహిస్తోంది. సంబంధిత అధికారులు మరువ వంకకు ఆనుకుని ఉన్న పొలాల ముంపును దృష్టిలో ఉంచుకుని మడకశిర చెరువు దగ్గర నుంచి 17వ వార్డు గల కట్ట కింద వరకు పెద్ద వంకలో ఉన్నటువంటి ముళ్లకంపలను అధికారులు తొలగించక పోవడతంటనే వర్షపు నీరు చేరి రైతుల పొలంలో ఉన్న పంటలు కొట్టుకుపోయి లక్షలాది రూపాయలు పంట నష్టం జరిగింది. అయితే కల్వర్టు నిర్మించకపోవడం వల్ల దాదాపు 80 ఎకరాల్లో చేతికొచ్చిన వివిధ పంటలు నీట మునిగాయి. కల్వర్టు నిర్మించకపోతే ఈ పొలాల్లో పంటలు పెట్టలేని పరిస్థితి నెలకొందని, నీటినే నమ్ముకుని జీవనం సాగిస్తున్న రైతులు జీవనాధారం కోల్పోవాల్సి వస్తుందని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని మారుతి నగర్, బెల్దార్ కాలనీ నుంచి రాజీవ్ గాంధీ కూడలి వరకు వర్షపు నీరు భారీగా ప్రవహించడంతో రైతు చంద్రబాబుకు చెందిన 3 ఎకరాల దానిమ్మ, చింతపండు, ఆంజినేయులు 2 ఎకరాల అరటి, కాయటం నంజుండప్ప, నారాయణరెడ్డి, అంజినరెడ్డి, హనుమంతరెడ్డిల 6 ఎకరాల మొక్కజొన్న, రామాంజినేయులుకు చెందిన 2 ఎకరాల మొక్కజొన్న, కొలిమి అంజి 3 ఎకరాల పత్తి పంటల్లో నీరు చేరింది. పంట చేతికొచిచన సమయంలో వర్షపు నీరు చేరి తీవ్రంగా నష్ట పరిచిందని రైతులు వాపోతున్నారు. అధికారులు స్పందించకపోతే రైతులు ఆత్మహత్యలకు చేసుకోవాల్సిన పరిస్థితి ఉందంటున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి పెద్ద వంకలో ఉన్నటువంటి ముళ్లకంపలను తొలగించి అక్కడికక్కడే తెగిన పెద్ద వంకను మరమ్మత్తులు చేయించాలని రైతులు కోరారు.

పెద్దవంక తెగిపోయిన దృశ్యం

ఉమ్మడి అనంతపురం జిల్లాలో విస్తారంగా వర్షాలు

- రెండు రోజులుగా ఎడతెరిపిలేని వర్షాలు
- రైతులకు ఊరట

చాబాల రోడ్డులో కోతకు గురైన హంద్రీనీవా పిల్లకాలువపైగల మట్టి వంతెన

అగళి మండలం నందరాజనపల్లిలో పూల తోటలో నిలచిన నీరు

పామిడి మండలం పుల్లేటివాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో కోతకు గురైన తంబళ్ళపల్లి-నీలూరు రోడ్డు.

అనంతపురం, ఆగస్టు 2 ప్రభాతవార్త బ్యూరో

ఉమ్మడి అనంతపురం జిల్లాలో రెండు మూడు రోజులుగా ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్నాయి. పలు మండలాల్లో మంచి వర్షాలు రావడంతో రైతులు ఆనందానికి గురవుతున్నారు. జులై నెలలో తీవ్ర వర్షాభావంతో ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలు కూడా దెబ్బతినే పరిస్థితి వచ్చేది. ఖరీఫ్‌లో ముఖ్యంగా జులై నెలలో వర్షాలు రాకపోవడంతో వేరుశనగ లాంటి అధిక విస్తీర్ణంలో సాగు చేసే పంటలు కూడా రైతులు విత్తనం వేయలేక పోయారు. వేరుశనగ సాగు విస్తీర్ణం ఘననీయంగా పడిపోయింది. రెండు మూడు రోజులుగా కురిసిన వర్షాల వల్ల వేరుశనగ సాగు పెరిగే అవకాశం కనిపిస్తోంది. వేరుశనగ పంట సాగు ఆలస్యం అయిన ప్పటికీ రైతులు విత్తనం వేసేందుకు మొగ్గు చూపుతున్నారు. ఈ వర్షాలు వాడు పట్టిన పత్తి, కంది తదితర పంటలకు ఉపయోగకరంగా కనిపిస్తోంది. జూన్ నెలలో మంచి వర్షాలు పడినప్పటికీ జులై నెలలో వర్షాలు పడక పోవడం వల్ల ఎటు చూసినా వర్షాభావం నెలకొంది. ఈ నేపథ్యంలో గత రెండు రోజులుగా కురిసిన వర్షాల వల్ల రైతులు ఆనందానికి గురవుతున్నారు. మంగళవారం ఉమ్మడి అనంతపురం జిల్లాలోని మంచి వర్షాలు పడ్డాయి. శ్రీ సత్యసాయి జిల్లాలోని రొళ్లలో 61.4, కొత్తచెరువులో 61.2, పరిగిలో 60.4, నల్లచెరువు 58.6, తాడిమర్రిలో 56.8, రొద్దంలో 56.6, తనకల్లులో 52.6, అగళిలో 50.8 మి.మీ వర్షం కురిసింది. లేపాక్షిలో 48.2, ధర్మవరంలో 47.4, బత్తలపల్లిలో 46.4, గుదిబండలో 45.0, ముదిగుబ్బలో 44.6, అమడగూరులో 43.00, సోమందేపల్లిలో 41.8, హిందూపురంలో 41.00, బుక్కపట్నంలో 40.6 మిమీ వర్షం కురిసింది. అలాగే సీకెపల్లిలో 34.6, గుదిబండలో 34.2, కనగానపల్లిలో 32.4, ఎన్‌పి కుంటలో 30, ఓడిచెరువులో 28.2, పెనుకొండలో 25.4, చిలమత్తూరులో 20.8, తలుపుల 19.4, గోరంట్లలో 16.2, తలుపుల్లో 19.4మి.మీ వర్షం కురిసింది. అదే విధంగా అనంతపురం జిల్లాలో మంగళవారం వివిధ మండలాల్లో మంచి వర్షాలు కురిశాయి. డి.హీరేహాల్‌లో 104, విడపనకల్లులో 102.4, బొమ్మనహాళ్‌లో 73.6, ఉరవకొండలో 57.4, పామిడిలో 52.6, రాయదుర్గంలో 42.2, యాడికిలో 40.6, కంబదూరులో 40.4, పెద్దవడుగూరులో 40.2 మి.మీ వర్షంకురిసింది. అదే విధంగా బ్రహ్మసముద్రంలో 33, కణేకల్లులో 30.4, శెట్టూరు 28.8, కుందుర్పిలో 28.2, గుత్తిలో 27.6, గుమ్మఘట్టలో 22.6, వజ్రకరూరులో 19.4, పెద్దపప్పూరులో 17.8, నార్పలలో 16.6, తాడిపత్రిలో 16.2 మి.మీ వర్షం కురిసింది.

అమరాపురంలో 164.2 మి.మీ వర్షం : శ్రీ సత్యసాయి జిల్లాలో సోమవారం విస్తారంగా వర్షాలు కురిశాయి. అత్యధికంగా అమరాపురం మండలంలో 164.2 మి.మీ వర్షంకురిసింది. అదే విధంగా పెనుకొండలో 98.4, మడకశిరలో 88.2, హిందూపు రంలో 74.8, లేపాక్షిలో 64, కదిరిలో 53.2, రొద్దంలో 51.6, కనగానపల్లిలో 44.2, రామగిరిలో 42.2, కొత్తచెరువులో 40.2, ఓడిసిలో 35.4, చిలమత్తూరులో 34.4, బత్తలపల్లిలో 30.2, తలు పులలో 27.2, పుట్టపర్తిలో 25.6, సికెపల్లిలో 25.4, ముదిగుబ్బలో 23.8, రొళ్లలో 22.4, తనకల్లులో 22.4 మి.మీ వర్షం కురిసింది. అదే విధంగా సోమవారం రోజు అనంతపురం జిల్లాలో కూడా పలుమండలాల్లో మంచి వర్షం పడింది. ముఖ్యంగా కుందుర్పిలో 102.4, కూడేరులో 100.8, పామిడిలో 95.2, ఆత్మకూరులో 85.6, గార్లదిన్నెలో 80.2, కంబదూరులో 65.6, నార్పలలో 56.8, కళ్యాణదుర్గంలో 52.6 మి.మీ వర్షం కురిసింది. అలాగే బుక్క రాయసముద్రంలో 36.4, అనంతపురంలో 35, ఉరవకొండలో 33.6, యల్లనూరులో 29.6, శింగనమలలో 26.6, వజ్రకరూరులో 26, పెద్దవడుగూరులో 25.4, విడపనకల్లులో 23.2, పుట్లూరులో 22.2, శెట్టూరులో 18.6, గుంతకల్లులో 18.4 మి.మీ వర్షంక ఉరిసింది. అయితే గత రెండు మూడు రోజులుగా ఉమ్మడడి అనంతపురం జిల్లాలో ఓ మోస్తారు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నప్పటికీ పెద్ద ఎత్తున చెరువులు నిండే విధంగా వర్షం రాకపోవడం గమనించ దగ్గ విషయం. తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాల వల్ల వంకలు, వాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఆ తరహాలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో భారీ వర్షాలు అన్ని మండలాల్లో పడలేదని చెప్పాలి. ఈ తరహా వర్షాలు మరో రెండు మూడు రోజులు విస్తారంగా పడితే వంకలు, వాగులు పారి అధిక సంఖ్యలో ఉన్న చెరువులు నీటితో నిండే అవకాశం ఉంది.

ఘనంగా పింగళి వెంకయ్య జయంతి వేడుకలు

పింగళి వెంకయ్యకు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

గుత్తి, ఆగస్టు 2 ప్రభాతవార్త : జాతీయ పతాకం రూపకర్త ఆంధ్రుడు పింగళి వెంకయ్య 146వ జయంతి వేడుకలను గుత్తి, గుత్తిఆర్ఎస్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు అయిన నేపథ్యంలో ఆజాదీకా అమృత మహోత్సవంలో భాగంగా రైల్వే డీజిలొషెడ్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎవిఆర్ స్కూల్‌కు చెందిన స్కౌడ్స్, గైడ్స్ విద్యార్థుల ఆధ్వర్యంలో మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. సాంస్కృతిక ప్రదర్శన గావించారు. అనంతరం రైల్వే హెల్త్ యూనిట్ సమీపంలో జాతీయ స్తూపం కూడలి వద్ద వెంకయ్యకు నివాళులు అర్పిస్తూ కేక్ కట్ చేశారు. అదేవిధంగా రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ మహబూబ్‌బాష ఆధ్వర్యంలో వెంకయ్య జయ ంతి వేడుకలు ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు సమర్పించారు. మండల పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో ఈ వేడుకలు కొనసాగాయి. ఆయా కార్యక్రమాల్లో డీజిలొషెడ్ సీనియర్ డిఎంఇ రమేష్, డిఎంఇ ప్రమోద్, ఎడిఇఎన్ మధుసూదన్, రాజేంద్రప్రసాద్‌రెడ్డి, ఎవిఆర్ స్కూల్ ప్రిన్సిపాల్ జానీ, గుత్తికోట సంరక్షణ సమితి చైర్మన్ విజయభాస్కర్‌చౌదరి, ఆర్‌వలు ఉదయ్‌కుమార్, గోపి, లత, శంకర్, పెన్షనర్ల నాయకులు కుళ్లాయిబాబు, అబూబకర్, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ప్రముఖనటుడు బళ్లారి రాఘవ జయంతి వేడుకలు నిర్వహించారు.

దివ్యాంగురాలు శిరీషపై దాడిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

యస్ఐకు వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం ఆగస్ట్ 02 ప్రభాతవార్త, : చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం బండ్లపల్లి గ్రామంలో భుద్ధి మాంధ్యం దివ్యాంగురాలైన శిరీషపై జరిగిన మానసిక, శారీరక దాడిని కండిస్తూ శ్రీబాలాజి మండల సమైఖ్య అధ్యర్యంలో యస్ఐ పరశురాముడుకు వినతీ పత్రం అందించారు. దివ్యాంగురాలైన శిరీషపై చేసిన దాడి మరెక్కడా జరగకుండా నిందితున్ని కఠినంగా శిక్షపడేలా వినతీ పత్రంను ఉన్నతాదికారులకు అందించాలని అన్నారు. ఈకార్యక్రమంలో చన్నమప్ప, చిత్తయ్య పాల్గొన్నారు.

జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య స్ఫూర్తి దాయకం -ఎంపిడీఓ

పింగళి వెంకయ్య చిత్రఫటానికి పూలమాల వేస్తున్న ఎంపిడీఓ

బ్రహ్మసముద్రం ఆగస్ట్ 02 ప్రభాతవార్త, : మండల కేంద్రంలోని ఎంపిడీఓ కార్యాలయంలో అజాదిక అమృత్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఎంపిడీఓ వెంకట్‌నాయుడు అధ్వర్యంలో జాతీయ జండా సృష్టికర్త స్వాతంత్ర సమరయోధుడు పింగళి వెంకయ్యగారి 146వ జయంతి జరుపుకొన్నారు. చిత్రఫటానికి పూలమాల వేసిన అనంతరం పింగళి వెంకయ్య స్వాతంత్రం సాదించడం కోసం చేసిక పోరాటం ప్రతి పౌరుడు దేశభక్తిని చాటుతూ ప్రతిఒక్కరిలోను దేశభక్తివుండాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఎపిఓఅప్పస్వామి, ఏఓ నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని యస్ కొండాపురం గ్రామ ఫంచాయితీలోని సచివాలయంలో సర్పంచ్‌మల్లెలవనిత, ఎంపిటీసి సువర్ణమ్మ సచివాలయ సిబ్బంది పింగళి వెంకయ్య 146 వజయంతిని పురస్కరించుకోని చిత్రఫటానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నిర్వహించారు

పిల్లలపల్లిలో 26 నూతన ఫెన్షన్‌లను అందించిన ఎంపిపి

నూతన ఫెన్షన్‌ను అందిస్తున్న ఎంపిపి

బ్రహ్మసముద్రం ఆగస్ట్ 02 ప్రభాతవార్త, : నూతనంగా పిల్లలపల్లి గ్రామానికి 26 ఫెన్షన్‌లు మంజూరుకాగా లబ్దిదారులకు ఎంపిపి కంభం చంద్రశేకర్‌రెడ్డి మంగళవారం అందించారు. నుతనంగా ఫెన్షన్ పొందిన అబ్దిదారులు జగన్ చిత్రఫటానికి పాలాభిశేకం చేసారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమఫలాలు అందించడమే ప్రభుత్వ అక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తలారిగోవిందప్ప, హనుమంతరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, డీలర్ తిమ్మరాయుడు, మాజీ సర్పంచ్ వెంకటేశులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గోర్‌బంజారా ధర్మాన్ని జాగృతం చేయాలి

సుబ్రమణ్యానాయక్‌ను సన్మానిస్తున్న దృశ్యం

వజ్రకరూరు, ఆగస్టు 2 ప్రభాతవార్త : గోర్‌బంజారాల సంస్కృతి, సాంప్రదాయం, ధర్మాన్ని పరిరక్షిస్తూ జాతృతం చేయాల్సిన అవసరం ఎంతైనా వుందని ఉత్తప్రదేశ్ వాసి మహేంద్రనాథ్ రమావత్ పేర్కొన్నారు. బంజారా ధర్మరక్షణ సమితి జాతీయ స్థాయి సదస్సు సేవాఘడ్‌లో జరిగింది. ఈ సదస్సులో మండలంలోని రూపానాయక్‌తాండా వాసి, బంజారా సంఘం నాయకుడు సుబ్రమణ్యంనాయక్‌ను జాతీయస్థాయి కమిటీ కన్వీనర్‌గా ఎన్నుకుని ఘనంగా సన్మానించారు. సనాతన కాలం నుండి ఆచరిస్తున్న ఆదర్శనీయులైన పద్ధతులను, బోగ్ దప్కార్ బోన్‌డ్ కార్యక్రమాలను యదావిధిగా కొనసాగాలని వక్తలు సూచించారు. ఈ కార్ యక్రమంలో 12 రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు. చత్తీస్‌ఘడ్ నుండి ప్రొఫెసర్ ప్రసాద్‌నా యక్, తెలంగాణ నుండి సంతోష్‌జాదవ్, కర్నాటక నుండి భరత్‌జాదవ్, వెంకటేశ్వరరాథోడ్, మహారాష్ట్ర నుండి ప్రొఫెసర్ పండిట్‌చౌహాన్, ట్రస్ట్ ప్రతినిధులు జగన్నాథరావు, కేశవనాయక్, రామచంద్రనాయక్, శేఖర్‌నాయక్, క్రిష్ణానాయక్ (రచయిత), తదితరులు పాల్గొన్నారు.

కొత్తపింఛన్లను పంపిణీ చేసిన ఎంపిడిఓ షకీలా బేగం

కొత్త పింఛన్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

బొమ్మనహాళ్, ఆగస్టు 2 ప్రభాతవార్త : మండల పరిధిలోని గోవిందవాడ గ్రామంలో మంగళవారం ఎంపిడిఓ షకీలా బేగం ఆర్‌బికెలో కొత్తగా మంజూరైన పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిరుపేదలైన వారికి ఆరు నెలలకోసారి పింఛన్లు ఇచ్చే కార్యక్రమం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టారని, ఇది హర్షించ దగ్గ విషయమన్నారు. మండలానికి 460 కొత్త పెన్షన్లు మంజూరు అయ్యాయని, గోవిందవాడగ్రామానికి కొత్త పింఛన్లు 50 మంజూరైనట్లు వారు పేర్కొన్నారు. హరేసముద్రం గ్రామంలో సర్పంచు తిప్పేస్వామి నూతన పింఛన్లను పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. నేమకల్లు గ్రామంలో సర్పంచు పరమేశ్వర నూతన పింఛన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో వారితోపాటు ఈఓపిఆర్‌డి డి.విజయమ్మ, సీనియర్ అసిస్టెంట్ కె.వేంకటేషులు, జూనియర్ అసిస్టెంట్‌గౌరి శంకర్, పంచాయితీ కార్యదర్శిలు మహేష్, వన్నూరుస్వామి, కుళ్లాయనాయుడు, విఆర్ఓ వినయ్‌కుమార్‌రెడ్డి, మండల కన్వీనర్ ఈశ్వర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, వైఎస్ఆర్ సీపీ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, లోకేష్, రాము, జగన్, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పట్టాలు ఇచ్చారు.. స్థలాన్ని చూపండి - జడ్పిటిసి

స్థలాన్ని చూపాలని కోరుతున్న లబ్దిదారులు

బొమ్మనహాళ్, ఆగస్టు 2 ప్రభాతవార్త : మండల పరిధిలోని గోవిందవాడ గ్రామంలో జడ్పిటిసి స్వగ్రామంలో మంగళవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. సర్వే నెంబర్ 151, 152లో 2018లో ఇంటి పట్టాల కోసం 420 మందికి పట్టాలు ఇచ్చారు. స్థలాలు ఎక్కడ ఉన్నాయో తెలియక ప్రజలు అయోమయంలో ఉన్నారని, నిరుపేదలైన వారికి ఇంటి స్థలాలు మంజూరు చేసి ఆ స్థలం ఎక్కడ ఉందో లే ఔట్లు కూడా వేయలేదని, కనీసం ఎన్ని ఎకరాల్లో పట్టాలు ఇచ్చారని, రికార్డుల్లో సైతం చూపడం లేదన్నారు. కేవలం పట్టాలు ఇచ్చి చేతులు దులుపుకుంటే ప్రభుత్వ అధికారుల పని అయిపోయిందని చేతులెత్తేస్తే ప్రజలు ఎ వరిని అడగాలని ఎంతో మంది నిరుపేదలకు ప్రభుత్వ స్థలాలు ఇచ్చి గృహాలు నిర్మిస్తోందని, ఆశించిన ప్రజలకు నిరాశ మిగిలిందని ప్రజలకు ఇచ్చిన ఇంటి పట్టాలను లే ఔట్ల ద్వారా చూపించాలన్నారు. గతంలో కొన్ని పట్టాల పేర్లు మార్పులు చేయడానికి వైట్‌నర్ వేశారని అవి అసలువా నఖిలీవా అని అనుమానం వ్యక్తం చేశారు. రెవెన్యూ అధికారులు చేసిన తప్పును ఈ రోజు ప్రజలు బలిఅవుతున్నారని తప్పు చేసిన వారే ఆ తప్పును సరిచేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటి పట్టాల లబ్దిదారులకు స్థలాలు చూపించి అందులో అర్హులైన వారికి ఇల్లు నిర్మించుకోవడానికి ఆన్లవన్ పట్టాలు మంజూరు చేయాలని రెవెన్యూ అధికారులను ఆమె డిమాండ్ చేశారు. రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం వల్ల వారి స్వలాభాలకు ప్రజలను ప్రలోబ పెట్టి తప్పుదోవ పట్టించారని, ప్రజలే చీత్కరించే పరిస్థితికి దిగజార రాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు 420 పట్టాలను క్షుణ్ణంగా పరిష్కరించినిజమైన లబ్దిదారులను గుర్తించి వారికి స్థలాలను చూపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు లోకేష్, సర్పంచు భర్త వన్నూరు స్వామి, మల్లికార్జున, ఎల్.శాంతమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ పాత్రికేయులు ఎన్ఏ ప్రసాద్ మృతి

- నివాళులు అర్పించిన ఎంపీపీ మాజీ జెడ్పిటిసి, మండల కన్వీనర్

పాత్రియుడు ఎన్ఏ ప్రసాద్

విడపనకల్లు, ఆగస్టు 2 (ప్రభాతవార్త) : మండలంలోని వి. కొత్తకోట గ్రామానికి చెందిన ఎన్ఏప్రసాద్ (52) మృతిపట్ల ఎంపీపీ బోయ నాగలక్ష్మీ, మాజీ జెడ్పిటిసి సింగాడి తిప్పయ్య, వైసీపీ మండల కన్వీనర్ బసన్న మంగళవారం నివాళులర్పించారు. దాదాపు 20 సంవత్సరాల కాలం పాటు వివిధ పత్రికల్లో విలేకరి వృత్తిలో ఉంటూ సామాజిక సేవ చరేశారని ఆయన సేవలను కొనియాడారు. గత కొంత కాలంగా విడపనకల్లు మండల కేంద్రంలోని కెనరా బ్యాంక్ వద్ద డాక్యుమెంట్ రైటర్‌గా పని చేస్తూ ఎంతో మంది మండల ప్రజలకు సుపరితులయ్యారన్నారు. ప్రసాద్ అనారోగ్యంతో కర్నూల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆకస్మికంగా మృతి చెందడం బాధకరమన్నారు. ఎంతో మందికి ప్రసాద్ అజాత శత్రువుగా ఉన్నారని, ఇలాంటి వ్యక్తి మన మధ్యన లేకపోవడం చింతిస్తున్నామన్నారు. ఆయన ఆత్మకు శాంతికలగాలని భగవంతున్ని ప్రార్థించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతి చెందిన ఎన్ఏ ప్రసాద్ కుటుంబానికి ఉరవకొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఇంచార్జ్ వై. విశ్వేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర యువనేత ప్రణయ్‌రెడ్డి సహకారంతో ప్రసాద్ దహన సంస్కారాల కోసం పదివేల రూపాయలు ఆర్థిక సహాయం మండల కన్వీర్ బసన్న మాజీ జెడ్పిటిసి సింగాడి తిప్పయ్య చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సత్తి, దేవరాజ్ పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ వీరభద్రుని నంది వాహనోత్సవం

-భక్తిశ్రద్ధలతో కొనసాగిన దక్షయాగం

-నేటి వీరభద్రుడి కళ్యాణోత్సవం, రథోత్సవం

నంది వాహనంపై కొలువైన శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి

ఉరవకొండ, ఆగస్టు 2 ప్రభాతవార్త : విడపనకల్లు మండలం ఉండబండ గ్రామంలో వెలసిన శ్రీ వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వస్తి శ్రీ శుభకృత్ నామ సంవత్సరం శ్రావణ పంచమి మంగళవారం రాత్రి స్వామివారి నంది వాహనోత్సవం వైభవంగా జరిగింది. రంగు రంగుల పూలతో ప్రత్యేకంగా అలంకరించిన శ్రీ వీరభద్ర స్వామి, శ్రీ భద్రకాళీ అమ్మవార్ల ఉత్సవమూర్తులను శోభాయమానంగా తీర్చిదిద్దిన నంది వాహనంపై కొలువుదీర్చిన అనంతరం మేళతాళాలు మంగళవాయిద్యాల నడుమ ఉత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించగా వివిద ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్దఎత్తున హాజరయ్యారు. ఉదయం శ్రీ వీరభద్రస్వామివారికి శ్రీ భద్రకాళీ అమ్మవార్లకు విశేష అభిషేకార్చనలు, పుష్పార్చన, పరివార దేవతా హోమాలు, వీరభద్ర ప్రస్తాయం, సాయంత్రం నందికోల సేవ, దక్షయాగ కార్యక్రమాలు కొనసాగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు, ఛైర్మెన్ డి.బసవరాజు ఉత్సవ దాతలు బళ్లారికి చెందిన లక్ష్మిదేవమ్మ తదితర కుటుంబాలు పాల్గొన్నాయి. కాగా బుధవారం మధ్యాన్నం అభిజిత్ లగ్నంలో శ్రీ వీరభద్రస్వామి, శ్రీ భద్రకాళీ అమ్మవార్ల కళ్యాణోత్సవం జరుగనుండగా సాయంత్రం 5 గంటలకు రథోత్సవం జరగనుంది.

జాతి గర్వించతగ్గ యోధుడు పింగళి వెంకయ్య

పింగళి వెంకయ్యకు నివాళులర్పిస్తున్న గురజాయ అధ్యయన కేంద్రం సభ్యులు

కళ్యాణదుర్గం, ఆగస్టు 2 ప్రభాతవార్త : జాతీయ పతాక సృష్టికర్త, స్వాతంత్ర్య సమరయోదుడు పింగళి వెంకయ్య జాతి గర్వించతగ్గ యోదుడని, జాతీయ పతాకాన్ని సృష్టించి దేశ ప్రజల్లో దేశభక్తిని నింపిన పింగళి వెంకయ్య 146వ జయంతి సందర్భంగా గురజాయ అధ్యయన కేంద్రం సభ్యులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఒక సమావేశంలో సభ్యులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అజాదికా అమృత మహోత్సవ్ నిర్వహిస్తూన్న సందర్భంగా జాతీయ పతాకాన్ని రూపొందించిన పింగళి వెంకయ్యకు భారతరత్న ప్రకటించాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత చల్లా కిశోర్‌కుమార్, జర్నలిస్టుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లింగప్రసాద్(వార్త),జ యతిర్మయి బాలికల కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున, ఓబుళరాజు తదితరులు పాల్గొన్నారు.

అక్రమాలకు తావులేకుండా అర్హులందరికీ సామాజిక భద్రత పింఛన్లు..!

-కొత్త పింఛన్ల పంపిణీలో ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

కొత్త పింఛన్ లబ్దిదారులకు నగదు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, ఆగస్టు 2 ప్రభాతవార్త : అక్రమాలకు తావులేకుండా అర్హులందరికీ వైసీపీ ప్రభుత్వంలో సామాజిక భద్రత పింఛన్లు అందుతున్నాయని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణంలో మంగళవారం పట్టణానికి మంజూరైన 186 కొత్త పింఛన్ల పంపిణీ కార్యక్రమం సర్పంచ్ మీనుగ లలిత అధ్యక్షతన జరుగగా ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తొలుత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించిన అనంతరం లబ్దిదారులకు పింఛన్లు మంజూరు ఉత్తర్వులతో పాటు నగదును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ గత టీడీపీ పాలనలో పింఛన్ లబ్దిదారుల్లో ఎవరైనా చనిపోతేగాని మరొకరికి పింఛన్ మంజూరుకాని పరిస్థితులు ఉండేవని నేడు కేవలం అర్హతే ప్రామానికంగా పింఛన్లు మంజూరు చేయడం జరుగుతోందన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలోని 5 మండలాల్లో జూలై నెల వరకు 33,303 పింఛన్లు ఉండగా ప్రస్తుతం వాటి సంఖ్య 34,982కు చేరిందన్నారు. ఉరవకొండ మండలానికి కొత్తగా 447 పింఛన్లు మంజూరు అయ్యాయని వివరించారు. గడిచిన 3 సంవత్సరాల్లో నియోజకవర్గంలో కేవలం పింఛన్ల ద్వారా 300 కోట్ల రూపాయలు పంపిణీ జరుగగా పట్టణంలో 85 కోట్లు ఇవ్వడం జరిగిందన్నారు. గొప్ప మానవత్వం ఉన్న ముఖ్యమంత్రి కాబట్టే ఇంత పెద్దఎత్తున పింఛన్లు ఇస్తున్నారని పేర్కొన్నారు. సొంత పనులకు తప్ప ప్రజలెవ్వరూ ఇంటి నుండి బయటకు రావాల్సిన అవసరం లేకుండా ప్రజల సేవకే సచివాలయాలకు సిబ్బంది, వాలంటీర్లను ఏర్పాటు చేయించారన్నారు. ఉరవకొండలో ఇంటిస్థలాల హామీ పత్రాలు పొందిన లబ్దిదారులకు కోర్టు కేసు పరిష్కారం కాగానే త్వరలోనే పట్టాలతోపాటు గృహ మంజూరు పత్రాలు అందిస్తామన్నారు. ఇదివరకే పట్టాలు పొంది ఇళ్లు మంజూరైన లబ్దిదారులు ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించుకోవాలని ఆ తరువాత ఇళ్లు రద్దైతే బాధ్యత తీసుకోమన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, ఎంపీపీ చందా చంద్రమ్మ, ఉప సర్పంచ్ జి.వన్నప్ప, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ బోయ సుశీలమ్మ, ఎంపీడీఓ యం.డి.అమృతరాజ్, పంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శి జి.దామోదర్‌రెడ్డి, పెన్నహోబిళం దేవస్థానం ఛైర్మెన్ యం.అశోక్‌కుమార్, పీఏసీఎస్ ఛైర్మెన్ వడ్ల షేక్షావలి, వార్డు సభ్యులు వేల్పుల వాసుదేవుడు, డి.శర్మన్, జి.ఓబుళమ్మ, పద్మావతి, ఎంపీటీసీలు ఈడిగ ప్రసాద్, పెద్దక్క, వైసీపీ నాయకులు యం.బసవరాజు, సి.ఓబులేసు, ఏ.సి.ఎర్రిస్వామి తదితరులు పాల్గొనగా అర్బన్ సీఐ వి.హరినాథ్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

సామూహిక జనజాగరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

ఉరవకొండ, ఆగస్టు 2 ప్రభాతవార్త : కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలపై, మతోన్మాద చర్యలపై విస్తృతంగా ప్రచారం చేయడానికిగాను సీఐటీయు ఆధ్వర్యంలో ఆగస్టు 1 నుండి 14వ తేదీ వరకు నిర్వహిస్తున్న సామూహిక జనజాగరణ కార్యక్రమంలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయు నాయకులు రంగారెడ్డి, బాలరంగయ్య, మధుసూదన్, శీనప్ప పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని మండల కాంప్లెక్స్ ఆవరణంలో వారు సామూహిక జనజాగరణ కరపత్రాలు విడుదలచేసి ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు 14 అర్ధరాత్రి 12 గంటల తరువాత భారతదేశం 75వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకొంటోందని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దీన్ని ఆజాదీకా అమృత్ మహోత్సవంగా నిర్వహిస్తోందన్నారు. వాస్తవంలో సామాన్య ప్రజానీకానికి, కార్మికులకు మోడీ ప్రభుత్వం అమృతం కాకుండా విషాన్ని పంచి పెడుతోందన్నారు. సాతంత్ర్య పోరాటంలో పాల్గొనకపోగా ప్రజానీకాన్ని పీడించిన తెల్లదొరలకు లొంగిపోయిన నాటి జనసంఘం రూపం బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లకు స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించే హక్కు లేదన్నారు. స్వాతంత్ర్య పోరాట వారసులైన కార్మికులు, రైతులు, ఇతర శ్రామిక ప్రజానీకానికి మాత్రమే దీన్ని నిర్వహించే అర్హత ఉందన్నారు. ఇందులో భాగంగానే ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ఎండగట్టడానికి జనజాగరణ కార్యక్రమం జరుగుతోందని 14వ తేదీన సాయంత్రం 6 గంటల నుండి 10 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అర్ధరాత్రి 12 దాటగానే జాతీయ జండాలను ఎగురవేయాలని కోరుతోందన్నారు.

మరో రెండు రోజులు నీటి సరఫరా ఉండదు

-ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ డీఈఈ అంజుమన్ సఫ్రీన్

ఉరవకొండ, ఆగస్టు 2 ప్రభాతవార్త : ఉరవకొండ పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు మరో రెండు రోజులపాటు నీటి సరఫరా ఉండదని ఈ విషయాన్ని గమనించి ప్రజలు సహకరించాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ ఉరవకొండ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అంజుమన్ సఫ్రీన్ తెలిపారు. మంగళవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఉరవకొండ బహుళార్థక సాదక రక్షిత నీటి సరఫరా పథకమునకు సంబంధించిన నీటి సరఫరా 400 డయా హెచ్‌డిపిఇ పైప్‌లైన్ మోపిడి గ్రామంవద్ద గత నెల 27న పూర్తిగా దెబ్బతినడంతో మరమ్మతులకు ఉపక్రమమించగా పైప్‌లైన్ కారణంగా తనకు పంటనష్టం జరిగిందని పరిహారం ఇచ్చిన తరువాతే మరమ్మతులు చేపట్టాలని రైతు డిమాండ్ చేసిన నేపథ్యంలో పంటనష్టం ఇచ్చి మరమ్మతులు పూర్తి చేయడానికి రెండు రోజుల సమయం పట్టిందన్నారు. తరువాత నీటి పంపింగ్ చేపట్టగా చిన్నముష్టూరు-లత్తవరం రోడ్డులో 355 డయా హెచ్‌డిపిఇ పైప్‌లైన్ 31న పగిలిపోయిందన్నారు. దీంతో మరమ్మతులు చేయించి తెల్లవారుజామున పంపింగ్ మోదలు పెట్టగా విద్యుత్ లైన్ అంతరాయం ఏర్పడిందన్నారు. దీంతో విషయాన్ని కూడేరు విద్యుత్ ఏఈతో మాట్లాడగా పీఏబీఆర్‌లో విద్యుత్ డీపీ కాలిపోయిందని చెప్పారన్నారు. నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు పనులతోపాటు నింబగల్లువద్ద సీపీడబ్ల్యూ స్కీమ్ ఫిల్టర్ బెడ్లు శుభ్రం చేయించే పనులు చురుకుగా జరుగుతున్నందున నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిందని ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు, ఫిల్టర్ బెడ్లను శుభ్రం చేయించే పనులు పూర్తి కాగానే నీటి సరఫరాను పునరుద్ధరిస్తామని డీఈఈ వెల్లడించారు.

ఎన్‌టిఆర్ కూతురు ఉమామహేశ్వరి మృతికి సంతాపం

ఎన్‌టిఆర్ కూతురు ఆకస్మిక మృతికి సంతాపం ప్రకటిస్తున్న టిడిపి శ్రేణులు

కళ్యాణదుర్గం, ఆగస్టు 2 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధినేత ఎన్.టి.రామారావు చివరి కూతురు ఉమామహేశ్వరీ ఆకస్మికగా మృతి చెందడం దురదృష్టకరమని, అమె అత్మకు శాంతి కలగాలని స్తానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఇన్‌ఛార్జి ఉమామహేశ్వరనాయుడు అధ్వర్యంలో అమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దొడగట్ట నారాయణ, తలారి సత్యప్ప, మురళి, విరుపాక్షి, వడ్డే నాగరాజు, కామక్కపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వంటగ్యాస్ అదనపు ఛార్జీల వసూలుపై చర్యలు తీసుకోండి-ఎంపిపి పెద్దన్న

బెళుగుప్ప, ఆగస్టు 2 ప్రభాతవార్త : స్తానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి పెద్దన్న గ్యాస్ డీలర్లపై అదనపు ఛార్జీలు వసూలు చేస్తున్నారని ఎజెన్సీలపై తగు చర్యలు తీసుకోవాలని తహసిల్దార్‌కు విజ్ఞప్తి చేసారు. ఈ సందర్భంగా విలేఖరులతో మాట్లాడుతూ గ్రామాల్లో గ్యాస్ ఏజెన్సీలు సిలిండర్‌పై అదనంగా రూ.50లు వసూలు చేస్తున్నారని, గ్యాస్ సిలిండర్ తూకాల్లో కూడా తేడాలు ఉన్నాయని, ఏజెన్సీలకు సంబందించిన సబ్ డీలరు గ్రామాల్లో వినియోగదారులు ఉపయోగించే పుస్తకాలను సబ్ డీలరు వద్దనే ఉంచుకుని, మొబైల్ నెంబరు అటాచ్ చేస్తూన్నందున మెసేజ్‌లు సబ్ డీలరు మొబైల్‌కు తప్ప వినియోగదారుల ఫోన్లకు మెసేజ్‌లు రావడం లేదని వినియోగదారులు వాపోతున్నారన్నారు. గ్యాస్ ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు.

పాలకుల నిర్లక్ష్యానికి అద్దం పడుతున్న తాగునీటి కష్టాలు..!

-ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ డీఈఈ కార్యాలయం ముందు సీపీఎం ధర్నా

-ఖాళీ బిందెలతో నిరసన తెలిపిన వివిధ కాలనీల మహిళలు

ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం ముందు ఖాళీ బిందెలతో ధర్నా చేస్తున్న సీపీఎం పార్టీ

ఉరవకొండ, ఆగస్టు 2 ప్రభాతవార్త : ఉరవకొండ ప్రాంతంలో ప్రజలు పడుతున్న తాగునీటి కష్టాలు పాలకుల నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నాయని సీపీఎం పార్టీ మండిపడింది. ఉరవకొండ పట్టణంతోపాటు గ్రామీణ ప్రాంతాలకు గత 20 రోజులుగా నీటి సరఫరా జరుగకపోతే ప్రజాప్రతినిధులు, అధికార పార్టీ నాయకులు ఏం చేస్తున్నారని ప్రజలకు తాగునీటి అందించ

ఆశావాది ప్రకాష్‌రావు జయంతి సభ

అనంతపురం, ఆగస్టు 2 ప్రభాతవార్తబ్యూరో

అనంతపురం నగరంలోని లిటిల్‌ఫ్లవర్ హైస్కూల్‌లో ఆశావాది సాహితీ కుటుంబం ఆధ్వర్యంలో అవధానా చార్య పద్మశ్రీ డా.ఆశావాది ప్రకాష్‌రావు జయంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా బంధకవి అన్నమరాజు ప్రభాకర్‌రావు పరిష్కరించిన విజయరథి-ఆశావాది, పద్మశ్రీ డా.ఆశావాది ప్రకాష్‌రావు రచించి ప్రాత:స్మరణీయ గురుత్రయం అనే గ్రంథాల ఆవిష్కరణ జరిగింది. జయంతి సభలో గౌరవ అతిథులుగా జనప్రియకవి ఏలూరి యం గన్న, శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.వతికి రమేష్‌నారాయణ, అవ ధాన కళానిధి శతావధాని ఆముచాల మురళీ, లిటిల్ ఫ్లవర్ విద్యా సం స్థల అధినేత ఎస్.ఆంజినేయులు గౌడ్‌లు పాల్గొన్నారు.వక్తలుగా విశ్రాంత తెలుగు అధ్యాపకులు నరహరి సత్యభామ, కళారత్న గొల్లపల్లి జయన్న, శ్రీకళామ ంజరి సంస్థ ప్రధాన కార్యదర్శి మంకాల లక్ష్మి మానస, ఓపిడిఆర్ నాయకులు రామ్‌కుమార్, ఆశావాది జగజ్జీవన్, కంబదూరి నబీరసూల్, అంకె మధన్ మోహన్‌లు పాల్గొన్నారు. ప్రధాన వక్తగా అన్నమరాజు ప్రభాక ర్‌రావు, గ్రంథ సమీక్షకులుగా డా.ఆశావాది సుధామశంశీ, సభాధ్యక్షులుగా ఆశావాది శశాంక మౌలిలు పాల్గొన్నారు. ఈ సభలో వక్తలు ప్రసంగిస్తూ.. ఆశావాది సాహిత్య అజరామరం, వారి సాహితీ కుటుంబం విశ్వమంత పెదద్దఇ. వారి అక్షర జ్యోతి నిరంతరం వెలగాలి, వారు ఒక సామాన్యుడు అసామాన్యుడి ఎదగగలరు అనడానికి ఒక మంచి ఉదాహరణ. మట్టిలో మా ణిక్యాలను వెలికి తీశారు. చెప్పిన దానికి కట్టుబడిన మహో న్నత వ్యక్తి తెలుగు కళామ తల్లికి శిష్య ప్రశిష్యుల రూపంలో నాలు గు తరా లను అందించారు. ఏమీ లేకున్నా శ్రీకృష్ణదేవ రాయ లు లాగా సాహితీ సేవ చేశారు. వారిది మహాభి నిష్క్రమరణం. ఆశావాది లాంటి వ్యక్తి ఆశావాదిగారే, ఎందరికో గుప్తదానాలు చేసిన కరుణామయులు, వారు లేని లోటు పూడ్చలేనిది, వారే ఒక సంస్థ వారి సాహిత్యానికి మనమందరం వారసులం కావాలి. అదే వారికి మనమిచ్చే గొప్ప నివాళి అని తెలియజేశా రు. ఇదే సభలో భూమి పుత్ర సం పాదకులు శ్రీహరి మూర్తికి 2021 సం వత్సరపు లలిత కళాభిరామ పింఛం పురస్కా రా న్ని కళారత్న గొల్లపల్లి జయ న్న అందజేశారు. ఇంకా ఈ కార్య క్రమంలో ఆశావాది శిరీష వాణి, వసంతగౌరి, శ్రీవల్లి, సవ్వపు గారి ఈరన్న, బాలగొండ ఆంజి నేయులు, రియాజుద్దీన్, రిజర్వేషన్ పోరాట సమితి బిసి. నాగరాజు, లాయర్ విశ్వనాథ్, పూజారి ఈరన్న మొదలగు వారు కూడా పాల్గొన్నారు.

ప్రకాష్‌రావు జయంతి సభలో పాల్గొన్న వక్తలు

సెక్యురిటీ గార్డుల సమస్యలు పట్టవా సూపరింటెండెంట్ గారూ..
- ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి

అనంతపురం, ఆగస్టు 2 ప్రభాతవార్తబ్యూరో

జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ స ర్వజన ఆసుపత్రిలో విధులు నిర్వ హిస్తున్న సెక్యురిటీ గార్డుల సమ స్యలపై ఉన్నతాధికారులు స్పం దించాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి డి మాండ్ చేశారు. తమ వేతనా ల పై పెద్దాసుపత్రి ప్రాంగణంలో సెక్యురిటీ గార్డులు మంగళవారం ధర్నా చేప ట్టారు. ఈ కార్యక్రమానికి ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి, అధ్యక్షుడు రాజేష్‌గౌడ్, ఉప ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, నగర కార్యదర్శి కృష్ణడులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆసుపత్రి లో సెక్యురిటీ గార్డులకు 25వేల రూపాయలు వేతనం ఇవ్వాల్సి ఉండగా ఎక్స్పర్ట్ కంపెనీ ఏజెన్సీ వారు కేవలం 9,200 మాత్రమే ఇస్తున్నారని ఆరో పించారు. రికార్డుల్లో 25వేలు ఇచ్చినట్లుగా రాసుకుంటున్నారని అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దాసుపత్రి సెక్యురిటీ గార్డ్స్ యూని యన్ కార్యదర్శి శోభ నాయకులు శివ, వన్నూరు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న సెక్యురిటీ గార్డ్స్

పివికెకె ఇంజినీరింగ్ కళాశాలలో ప్రాంగణ నియామకాలు
- 77 మంది ఎంపిక

ఎంపికైన విద్యార్థులు అధ్యాపకులు

అనంతపురం, ఆగస్టు 2 ప్రభాతవార్తబ్యూరో

స్థానిక రుద్రం పేట, అనంతపురం పివికెకె ఇంజినీరింగ్ కళాశాలలో టెలీపెర్ఫామెన్స్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రాంగణ నియామకాలలో 77 మంది పివికెకె ఐటి విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళా శాల ప్రిన్సిపాల్ డా.బండి రమేష్‌బాబు మాట్లాడుతూ.. ఈ ప్రాంగణ నియా మకాలను 2019-2022 మధ్య డిగ్రీ, బిటెక్ పూర్తి చేసుకున్న విద్యార్థుల కోసం ఈ నియామకాలు నిర్వహించామని, ఈ నియామకాలకు జిల్లా వ్యాప్తంగా దాదాపు 300 మంది విద్యార ఉథలు పాల్గొన్నారని తెలిపారు. ప్రాంగణ నియామక అధికారి డా.భానుకిరణ్ మాట్లాడుతూ.. బృంత చర్యలు, ముఖాముఖి ఇంటర్వ్యూ అనంతరం మొత్తంగా 112 మంది విద్యార్థులు ఎంపికయ్యారని అందులో 77 మంది పివికెకె ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ పల్లె కిషోర్, కోశాధికారి పల్లె సింధూర, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి, టెలీకాన్ఫరెన్స్ సంస్థ ప్రతినిధులు తిరుమూరునగర్, లినీన్‌రాయ్, శబరీష్‌కుమార , ప్రాంగణ నియామకాధికారి దిలీప్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రతి ఓటరుకు ఆధార్ అనుసంధానం
- అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలి - తహశీల్దారు ఈశ్వరమ్మ

శింగనమల,

ఆగస్టు 2 ప్రభాతవార్త

ఎన్నికల కమిషన్ నుంచి వచ్చి న ఆదేశాల మేరకు ప్రతి ఓటరు కార్డుకు ఆధార్‌కార్డు అను సంధా నం చేస్తున్నట్లు తహశీ ల్దారు ఈశ్వరమ్మ పేర్కొన్నారు. మంగళ వారం మండల కేంద్రం లోని తహశీల్దారు కార్యాలయంలో అఖిల పక్ష పార్టీలతో ఆమె సమా వేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ప్రతి ఇంటి వద్దకు సచివాలయ ఉద్యోగులు బిఎల్‌ఓలుగా ఉంటారని, వారు ఫారం -6బి ఇచ్చి ఆధార్ నెంబరు ఎంటర్ చేసి ఓటుకు అనుసంధానం చేస్తాం న్నారు. ఎవరి ఓటు తొలగించే ప్రశ్నే లేదని అవగాహన ఉన్నవారు స్వయంగా ఆన్‌లైన్‌లో తమ ఓటరు కార్డుకు ఆధార్‌ను అనుసంధానం చేసు కోవచ్చ న్నారు. ఇది ఐదు నెలల నిరంతర ప్రక్రియ అని ఆమె పేర్కొన్నారు. 17 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకో వచ్చని వారికి 18 సంవత్సరాలు నిండిన తర్వాత ఓటు హక్కు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈడిటి రామకృష్ణ, సీపీఐ నుంచి చెన్నప్ప యాదవ్, కాంగ్రెస్ పార్టీ నుంచి రామ్‌చరణ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తహశీల్దారు ఈశ్వరమ్మ

పింగళి వెంకయ్య తెలుగు వారు కావడం తెలుగు జాతికే గర్వకారణం
బిజెపి ఓబిసి మోర్చ జిల్లా కార్యదర్శి గంగాధర్ వడ్డే రాజులు

శింగనమల, ఆగస్టు 2 ప్రభాతవార్త

జాతీయ జెండాను తయారు చేసి పింగళి వెంకయ్య తెలుగు వారు కావడం తెలుగు జాతికే గర్వకారణమని బిజెపి ఓబిసి మోర్చ జిల్లాకార్యదర్శి గంగాధర్ వడ్డే రాజులు కొనియాడారు. జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఆజా దికా అమృత్ మహోత్సవ వేడుకలు దేశ వ్యాప్తంగా జరుపుతున్నం దుకు ప్రధాని నరేం ద్రమోదీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పింగళి వెంకయ్య విగ్రహా నికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దేశంలో ఎందరో మహానీయులు ఉన్నా జాతీయ జెండా రూపకర్తగా జాతిపిత మహాత్మా గాంధీ పింగళి వెంక య్యకు అవకాశం ఇవ్వడం పట్ల వారి పట్ల నమ్మకానికి నిదర్శన మన్నారు. దేశ సంస్కృతిని దృష్టిలో పెట్టుకుని పింగళి వెంకయ్య జాతీయ జెండాను తయారు చేయడంలో జాతీయ భావాన్ని తెలియజే స్తుందన్నారు. ఆజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా ఈ నాటి యువతకు మన దేశపు జెండా పతాక రూపకర్తను ఆయన దేశం కోసం చేసిన త్యాగాలను తెలియజేయాలని చేస్తున్న ప్రయత్నం అభినందనీయమన్నారు. అనంతపురం జిల్లా ఓబిసి మోర్చ తరుపున ప్రధానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పింగళి వెంకయ్య విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో సత్తా

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 2 ప్రభాతవార్త

రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో గుంటూరులో జులై 29 నుంచి 31 వరకు నిర్వహించిన శ్యామ్ యోగా లీగ్ పోటీల్లో జిల్లా క్రీడాకారులు సత్తా చాటారు. జిల్లా నుంచి 8 నుంచి 10 వయస్స క్యాటగిరిల్లో అనంతపురం భాష్యం స్కూల్ 3వ తరగతి చదువుతున్నటువంటి కె.శ్రీనిధి 3వ స్థానంలో నిలువగా, 30-35 వయస్స క్యాటగిరిలో అనంతపురం ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి స్టాఫ్ నర్సుగా పనిచేస్తున్న ఎం.నానినవోమి 3వ స్థానంలో నిలిచారు. వీరిరువురు తల్లి కూతురు కావడం విశేషం. ఈ సందర్భంగా యోగా కోచ్ సుశీల వారిని ప్రత్యేకంగా అభినందించారు.

ఘనంగా హర్‌ఘర్‌తిరంగ్ కార్యక్రమం

పింగలి వెంకయ్య, బళ్లారి రాఘవల చిత్రపటాలకు నివాళులు అర్పిస్తున్న పోలీసులు

జెండాకు వందనం చేస్తున్న పోలీసులు

అనంతపురం క్రైం, ఆగస్టు 2 ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి ఆదేశాల మేరకు మంగళవారం అనంతపురం పోలీస్ కాన్ఫరెన్స్ హాల్ ఆవరణలో హర్‌ఘర్ తిరంగా (ఇంటి ంటికీ మువ్వన్నెల జెండా) కార్యక్రమం, జాతీయ జెండా రూపకర్త, స్వాతం త్ర్య సమరయోధుడు పింగళి వెంకయ్య తెలుగు నాటకరంగ ప్రము ఖులు బళ్లారి రాఘవల జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఆజాదికా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంఆ అదనపు ఎస్పీలు నాగేంద్రుడు, హనుమంతు(ఏఆర్) ముఖ్య అతిథులుగా పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పింగళి వెంకయ్య, బళ్లారి రాఘ వల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశానికి స్వా తంత్ర్యం సిద్ధించి 75 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంలో జెండాలతో భావోద్వేగ బంధాన్ని ఏర్పరిచే లక్ష్యంతో హర్‌ఘర్‌తిరంగా కార్యక్రమాన్ని కేంద్ర ప్రభు త్వం రూపొందించిందని పేర్కొన్నారు. త్రివర్ణ పతాకాన్ని ఇంటిపై రెపరెప లాడించడం ద్వారా భారీయులందరిలోనూ జాతీయ వాద భావన మ ఏల్కొ ల్పాలనేది కార్యక్రమం ముఖ్యుద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ హరి కృష్ణ, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్‌నాథ్, సుధాకర్‌రెడ్డి, తేజ్‌పాల్, పలువురు ఆర్ఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సాంబశివారెడ్డిని కలిసిన వైఎస్ఆర్‌టిఎఫ్ వ్యవస్థపకులు ఓబుళపతి

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 2 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాల విద్య పరిశీలన, పర్యవేక్షణ సిఇఓ ఆలూరు సాంబశివారెడ్డిని ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపకుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఓబుళపతి మర్యాద పూర్వకంగా కలిసి అభినం దనలు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రంలో ప్ర భుత్వ పాఠశాలల విద్యా బలోపేతం చేయడానికి సాంబశివారెడ్డి కృషి అభి నందనీయమని కొనియాడారు. ప్రభుత్వ పాఠవాల విద్యలో జగనన్న అమ్మ ఒడి, మనబడి నాడు-నేడు, జగనన్న గోరుముద్ద, విద్యార్థులకు సంపూర్ణ ఫీ జు రీయెంబర్స్ మెంట్, జగనన్న వసతి దీవెన, జగనన్న విద్యా దీవెన పథ కాలను పకడ్బందీగా అమలు చేశారని కొనియాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో మె ర్జ్ పాఠశాలలకు తరగతి గదులు వసతులు కల్పించాలని, 3 4, 5 తరగ తు లు బోధించడానికి యస్జిటిలకు పదోన్నతులు ఇచ్చి నియమించాలని ఉపా ధ్యాయులు బదిలీ తదితర సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం సమర్పించారు.

ఇసుక అక్రమ రవాణా, తదితర అక్రమాల నియంత్రణకు టోల్ ఫ్రీ నెంబర్ 14500 - ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

అనంతపురం క్రైం, ఆగస్టు 2 ప్రభాతవార్త

ఇసుక అక్రమ రవాణా, తదితర అక్రమాల నియంత్రణకు స్పెషల్ ఎన్ ఫోర్స్‌మెంట్ విభాగం వారి టోల్ ఫ్రీ నెంబర్ 14500 సేవలు వినియో గించుకోవాలని జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి విజ్ఞప్తి చేశారు. నాటుసారా, అక్రమ మద్యం, ఇసుక అక్రమ రవాణా, గుట్కా, మట్కా, పేకాట, గం జా యి, కోడి పందేలు, తదితరాల కట్టడికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటున్న సంగటి తెలిసిందే. అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు 14500 టోల్ ఫ్రీ నెంబర్‌ను ప్రారంభించారన్నారు. జిల్లాలో ఎక్కడైనా ఈ అక్రమాలు జరుగుతుంటే ఈ టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉచిత ఫోన్ కాల్స్ ద్వారా సమాచారం అందించవచ్చన్నారు. ఈ సేవలు వినియోగించుకుని అక్రమాలకు అడ్డుకట్ట వేద్దామని ఎస్పీ పిలుపునిచ్చారు.

జాతీయ లోక్ అదాలత్‌లో కాంపౌండబుల్ కేసులు పరిష్కారానికి కృషి చేయండి - జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

అనంతపురం క్రైం,

ఆగస్టు 2 ప్రభాతవార్త

జిల్లాలోని పోలీసు అధికారు లతో మంగళవారం డిపిఓ నుంచి జూమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వ హించారు. ఈ నెల 13న జరగ నున్న జాతీయ లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కా రంపై చర్చించి తగు ఆదేశాలు, సల హాలు సూచించారు. జిల్లాలో 320 సిఆర్‌పిసి ప్రకారం ఎన్ని కాంపౌం డబుల్ కేసులు ఉన్నాయి, అం దులో లోక్ అదాలత్‌లో పరిష్కారం కోసం ఎన్ని ఐడెంటిఫై చేశారు, వీటిల్లో నోటీసులు సర్వ్ చేశారు అనే అంశాలపై ఆరాతీశారు. అంతే కాకుండా ఇప్పటి వరకు ఎన్ని డిస్పోజల్ చేశారో సమీక్షిం చారు. ఓపెన్ డ్రింకింగ్, 290 ఐపిసి తదితర పెట్టి కేసులను కూడా జాతీయ లోక్ అదాల త్‌లో డిస్పోజల్ చేయాలని పేర్కొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న ఎస్పీ

పేదల ఫాదర్ విగ్రహం ఏర్పాటు చేయండి
- తొలగించిన చోటే ఫెర్రర్ విగ్రహం పెట్టాలి : సాకే హరి

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 2 ప్రభాతవార్త

.పేదలకు ప్రత్యక్ష సేవకుడు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఎసి రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి సూచించారు. నగరంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు విన్సెంట్ ఫెర్రర్ విగ్రహం ఉండేదని, రోడ్లు వెడల్పు చేయడంలో భాగంగా తొలగించారని రోడ్లు పని పూఇర్త అయిందని ఫాదర్ విగ్రహం మాత్రం పెట్టలేదన్నారు. అధికారులకు ఎందుకంత నిర్లక్ష్యం తొలగించిన స్థానంలోనే విగ్రహాన్ని పెట్టాలని కోరారు. జిల్లాలో అన్ని సామాజిక వర్గాలకు సేవలందించిన ఘనత ఆయనకే దక్కుతుందని దానికి గుర్తుగా పేరుకు ముందు ఫాదర్ అనే బిరుదు అంకిత మైందన్నారు. పేదల చదువు, ఆరోగ్యం పట్ల ఫాదర్ విన్సెంట్ ఫెర్ర్ ప్రత్యేక శ్రద్ధ కనబరిచే వారని, కోట్లాది రూపాయలు వెచ్చించి ఆసుపత్రులు, బడులు నెలకొల్పి నేటికి సేవలు కొనసాగేలా చిరస్తాయిగా నిలిచిపోయారని తెలిపారు. అలాటి గొప్ప మహానీయుని విగ్రహం పున:ప్రతిష్టించటములో ఆలస్యం వీడి తక్షణం ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జెఎసి నాయకులు రేకుల కుంట రామాంజినేయులు, మంజునాథ్, సోదనపల్లి రామాంజినేయులు రామకృష్ణ, ప్రసాద్, మనోహర్, మల్లయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అర్హులైన వారికి నేతన్న నేస్తం తొలగిస్తే ఊరుకునేది లేదు
- కొత్తగా నిబంధనలు తీసుకొచ్చి నేతన్నల కడుపు కొట్టొద్దు - చేనేతలు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారు.. వారికి రా యితీలు కల్పించండి - అర్హులైన వారికి నేతన్న నేస్తం అందించాలని చేనేత, జౌళిశాఖ అధికారికి శ్రీరామ్ వినతి

ధర్మవరం క్రైం, ఆగస్టు 2 ప్రభాతవార్త

అర్హులైన చేనేతలకు నేతన్న నేస్తం అందించకుండా అన్యాయం చేస్తే పోరా టం తప్పదని ధర్మవరం నియోజకవర్గం టిడిపి బాధ్యులు పరిటాల శ్రీరామ్ హెచ్చరించారు. ధర్మవరంలో అర్హులైన చేనేతలందరికీ నేతన్న నేస్తం అందిం చాలంటూ మంగళవారం శ్రీ సత్యసాయి జిల్లా చేనేత జౌళి శాఖ అధికారి రమేష్‌ను కలిశారు. ధర్మవరం నియోజకవర్గానికి చెందిన టీడీపీ నేతలతో పాటు చేనేత జౌళి శాఖ అధికారిని కలిసి పరిస్థితిని వివరించారు. ధర్మవరం లో నిబంధనల పేరుతో అర్హులకు నేతన్న నేస్తాన్ని తొలగిస్తున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ధర్మవరం నియోజకవర్గ కేంద్రంలో వ్యవసాయం కంటే ఎక్కువగా చేనేత రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని, గత మూడేళ్లలో చేనేత లు వాడే ముడి పట్టు ధరలు వార్పు, రేషం, జరీ, కలర్ అద్దకం ధరలు దా దాపు 100 శాతంపైగా పెరిగాయన్నారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లా డుతూ.. గతంలో ఎంత మందికి ఇస్తున్నారో వారి తోపాటు కొత్తగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ నేతన్న నేస్తం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నేతన్నలకు శాపంగా ఉన్న నిబంధనలు తొగించే వరకు పోరాడుతామన్నారు. చేనేత రం గం సమస్యలపై దశలవారీగా పోరాటం ఉంటుందని శ్రీరామ్ స్పష్టం చేశారు.

వినతిపత్రం అందజేసుతన్న పరిటాల శ్రీరామ్

ఎస్సీ వర్గీకరణ చేయకపోతే బిజెపి పార్టీకి పుట్టగతులుండవ్
- సామ్రాట్ కెబి మధు మాట్లిగ
- విహెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి పెద్దన్న

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 2 ప్రభాతవార్త

బిజెపి పార్టీ వెంటనే ప్రస్తుత శీతాకాలం పార్లమెంట్ సమావే శాల్లో ఎస్సీల ఏబిసిడి వర్గీకర ణకు చట్టబద్ధత కల్పించాలని డి మాండ్ చేస్తూ ఈ నెల 2 ను ంచి 12వ తేది వరకు దీక్ష కొన సాగిస్తున్నామని సామ్రాట్ కెబి మధు మాదిగ ఉమ్మడి జి ల్లాల కన్వీనర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా కన్వీనర్ బండారు కది రప్ప అధ్యక్షతన నిర్వహజంచడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఇండియన్ ముస్లిం మైనార్టీ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు మహబూబ్ బాషా అతిథిగా పాల్గొని బిజెపి పార్టీ గతంలో మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్నారు. దళిత గిరిజన సంఘాల జేఏసీ అధ్యక్షులు సాకే హరి పాల్గొని మా ట్లాడుతూ.. బిసి కులాలలో ఏబిసిడి వర్గీకరణ ఎలా చేశారో అలాగే ఎస్సీలో ఉండే 59 కులా లకు రిజర్వేషన్లను వర్గీకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరిప్ప, జెసి శేఖర్, రామకృష్ణ, మహబూ బ్‌బాషా, ఓ.పెద్దన్న, తిప్పయ్య, రేకుల కుంటరామాంజి, జెఎసి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ధర్నాలో పాల్గొన్న నాయకులు

పెండింగ్‌లో ఉన్న పాఠ్యపుస్తకాలను వెంటనే పంపిణీ చేయాలి
- ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేష్ యనమల

అనంతపురం అర్బన్,

ఆగస్టు 2 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాపితంగా విద్యా సంస్థలు ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా ఇప్పటికీ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరి స్తోందని వెంటనే పెండింగ్‌లో ఉన్న పాఠ్యపుస్తకాలను పంపిణీ చేయాలని స్థానిక డిఇఓ కార్యాలయం ఎదికి ఎన్ఎస్‌యుఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేష యనమల మాట్లాడుతూ.. రా ష్ట్ర ప్రభుత్వం విద్యా సంస్థలు ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా ఇప్పటికీ విద్యార్థులకి పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తోందని అన్నారు. దాదాపు రాష్ట్ర వ్యాప్తంగా 47 లక్షల మందికి పాఠ్య పుస్తకాలు అందజేయాల్సి ఉంటే ఈ జగన్ మామయ్య ఇప్పటికీ సగం కూడా పంపిణీ చేయలేదన్నారు. బేషరతుగా పాఠ్యపుస్తకాలని పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు ఓబిలేసు, రమేష్, నరేంద్ర, రఘువర్, బిం దు, హరీష్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ఎడికి వినతిపత్రం ఇస్తున్న ఎన్ఎస్‌యుఐ నాయకులు

ఫాస్టర్స్ 26వ సర్వసభ్య సమావేశం

అనంతపురం అర్బన్,

ఆగస్టు 2 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోషియేషన్ 26వ సర్వసభ్య సమావేశం సోమ వారం యేసు కృపా మందిరం రాచానపల్లిలో అధ్యక్షులు రెవరెడ్డి వారి నెహెమ్యా నాగ రాజు ఆధ్వర ం యలో ప్టార్ వి.మనిషే అధ్యక్షతన ప్రార్థనతో ప్రారంభించారు. దైవజనులు పాటలు పాడి దేవుని స్తుతించి, పాస్టర్ జాన్ ఆరాధన చేశారు. ప్రోత్సహక బహుమతులు, పాస్టర్ జాన్ తట్ట కల్ వజ్రక రూరు మండడలం వైద్య సహాయము 5వేలు ముఖ్య అతిథి చేతులు మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రెవ పి మార్క్, కార్యదర్శి రెవ జిఆర్ ఆనంద్, జాయింట్ సెక్రెటరీ రెవ. వి. మనష్పే, రెవ, కె.జేఎన్ బాబు,రెవ.ఆర్.జీవ ప్రకాష్, పాస్టర్ రూఫస్, పాస్టర్ శాంత వర్డన్ ప్సార్ సయ్యద్ వలి, గౌరవ సలహాదారులు డాక్టర్ డి.యేసుదాస్, రెవ.అనిల్ జానువా, సభ్యులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న పాస్టర్స్

పింగళి వెంకయ్య తెలుగువారు కావడం తెలుగు జాతికే గర్వకారణం
- బిజెపి జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు

అనంతపురం అర్బన్, ఆగస్టు 2 ప్రభాతవార్త

జాతీయ జెండాను తయారు చేసిన పింగళి వెంకయ్య తెలుగువారు కావడం తెలుగు జాతికే గర్వకారణమని బిజెపి జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీని వాసులు కొనియాడారు. జాతీ య జెండా రూపకర్త పింగళి వెంకయ్య శత జయంతి వేడు కలను పురస్కరించుకుని ఆజా దీకా అమృత్ మహోత్సవ్ వేడుకలు దేశ వ్యాప్తంగా జరుగుతున్నందుకు భారత ప్రదాని నరేంద్రమోదీ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయ న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్వాతంత్ర్య యోధునిగాజాతీయ జెండా రూపకర్తగా పింగళి వెంకయ్య చేసిన కృషి మరువలేనిదన్నారు. పత్తి విత్తనాలు అమెరికా నుంచి తీసుకొచ్చి దేశానికి పత్తి పంటను పరిచయదం చేయడంలో వెంకయ్య కృషి ఎనలేనిదన్నారు. వజ్రక రూరులో వజ్రాలను కనుగొని వజ్రా వెంకయ్యగాపేరుగాంచారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లలిత్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య ప్రకాష్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గిరిజ, రాజేష్, జిల్లా కార్యదర్శిలు ప్రభాకర్, గాయత్రి, డాక్టర్ సెల్ కో కన్వీనర్ శ్రీధర్, యువ మోర్చ జిల్లా అధ్యక్షులు అశోక్, మండల అధ్యక్షులు గౌడ్, సోమయ్య, బిజెవై ఎం అంజి,మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు మల్లీశ్వరి, చిన్న సురేష్, రవీంద్ర నాథ్, రాజేష్, కాటమయ్య, శ్యామ్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

పింగళి వెంకయ్యకు నివాళులు అర్పిస్తున్న బిజెపి నేతలు

సీజనల్ వ్యాధులు ప్రభలకుండా టెక్నిషియన్లతో సమావేశం

అనంతపురం,

జనం చేతికి జగనన్న పథకాలు..అందుకే జనం జేజేలు

- కులం చూడం, మతం చూడం, పార్టీలు చూడం.. అర్హత వుంటే అందరికి సంక్షేమాలు - గోరంట్ల పట్టణ వీధుల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాలు - హాజరైన పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ

సంక్షేమ పథకాల గురించి ప్రజలను ఎమ్మెల్యే వివరిస్తున్న దృశ్యం

పింగళి వెంకయ్య జయంతి వేడుకల్లో పాల్గొన్న దృశ్యం

గోరంట్ల, ఆగస్టు 2 ప్రభాతవార్త

వైకాపా హయాంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు జనం చేతికి అంది సంతృప్తిగా వున్నారని అందుకే జనం వైసిపికి జేజేలు పలుకుతున్నారని పెను కొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ అభిప్రాయపడ్డారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలోని రెండవ వార్డు పరిధిలోని మసీద్‌సర్కిల్, కొలిమి చింతమానువీధి, వడ్డివారివీధి ప్రాంతాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు స్థానిక సర్పంచు సరోజానాగేనాయక్, ఎంపిపి ప్రమీలమూర్తి, అధికా రులు ఎంపిడిఒ రఘునా థగుప్తా, తహశీ ల్దార్ రంగనాయకులు, మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, పట్టణ కన్వీనర్ ధనుంజయరెడ్డి, సెంట్రల్‌బ్యాంకు డైరెక్టర్ పాటూరి శంకర్‌రెడ్డి, మార్కెట్‌యార్డువైస్‌చైర్మన్ నూర్‌మహమ్మద్, జిల్లా కో ఆప్షన్ మెంబర్ డాక్టర్ బాష, మేదర శంకర, వార్డు మెంబర్లు గంగాధర్, ఇదయతుల్లా, అతావుల్లా, మం డల వైస్ ఎంపిపిలు రామ లక్ష్మ మ్మ, నాగభూషణంరెడ్డి, గాండ్ల చంద్రశేఖర్, జొన్న ఆంజనే యులు, కురబ సత్యనారాయణ, మండల అగ్రిచైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి, నార్శింపల్లి శివారెడ్డి, మాజీ జెడ్‌పిటిపి ఆర్.వెంకటరెడ్డి, అంగడి నారాయణరెడ్డి, వీర నారాయణరెడ్డి, రంగారెడ్డి, ఖాన్ బ్రదర్స్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెండవవార్డు పరిధిలో వీధుల్లో ఇంటింటికి ఎమెల్యే శంకర్‌నారాయణ తిరుగుతూ ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ అర్హత వుం డి ఎవరికైనా సంక్షేమ పథకాలు అందలేదా అంటూ ఆరా తీస్తూ ముం దుకు సాగారు. ఆ ప్రాంతానికి చెందిన మేజర్ పంచాయతీ వార్డు మెంబర్లు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఈ తరుణ ంలో పింగళి వెంకయ్య జయంతిని పురస్క రించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిం చారు. సంక్షేమ పథకాల పంపిణీలో ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు కులం చూడం, మతం చూడం, పార్టీలు చూడం అర్హత వుంటే చాలు అన్ని సంక్షేమ పథకాలు అందిస్తామని ప్రజలకు సూచించారు. అనంతరం పార్టీ ముద్రించిన కరపత్రాలు ఇంటింటా పంచుతూ స్టిక్కర్లను తలుపులకు అంటి స్తూ ముందుకు సాగారు. ఆయా ప్రాంతాల్లోని సిసి రోడ్ల నిర్మాణాలు, డ్రైనేజి లు ఇతర అవస రాలను గుర్తించి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ప్రజ్ఞా ప్రతిని ధులు, నాయకులు, అధికారులకు సూచించారు. అయితే ప్రజల నుం డి అక్కడక్కడ సంక్షేమ పథకాలకు సంబంధించి దరఖా స్తులు స్వీకరిస్తూ వాటిని పరిశీలిస్తూ అర్హత ఉంటే వెంటనే మంజూరు చేయాలని సంబంధిత అధికారులకు ఆదే శాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో దీనవాండ్లపల్లి శ్రీనివాసులు, డీలర్ సుధాకర్, కమ్మవారిపల్లి శ్యాంసుందర్, తులసికుమార్, శ్రీరామ్, రామ కృష్ణ, నాగభూషణంరెడ్డి, చింతా రామచంద్రరెడి , బేకరి కృష్ణారెడ్డి, తదితరు లు పాల్గొన్నారు.

పింఛన్‌దారులకు పెద్ద కొడుకు సీఎం జగన్

- పింగళి వెంకయ్యకు భారతరత్న అవార్డు ఇవ్వాలి - ప్రజలకిస్తే టిడిపికి మంటెందుకు..? - టిడిపి,పవన్ కళ్యాణ్‌లపై విప్‌కాపు ఆగ్రహం

పింఛన్లనుపంపిణీ చేస్తున్న కాపు

కణేకల్లు, ఆగస్టు 2 ప్రభావార్త

పొద్దు పుట్టక ముందే, పింఛన్‌దారులు కాలు బయట పెట్టకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మానస పుత్రిక సచివాలయ వ్యవస్థలోని వాలెంటీర్లు పింఛన్ పంపిణీ చేపడుతుండటం వల్ల పింఛన్ దారులు సంతోషం వ్యక్తం చేస్తూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్ర కమంలో పాల్గొన్న తన వద్ద జగన్‌మోహన్‌రెడ్డి పెద్దకొడుకులా భావి స్తున్నా రని అనంతపురం జిల్లా వైకాపా పార్టీ అధ్యక్షులు, రాయదుర్గం ఎమ్మె ల్యే కాపు రామచంద్రారెడ్డి అన్నారు. రాయదుర్గం నియోజకవర్గం పరిధిలోని కణేకల్లు మండలంలో 524 నూతన పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో ఎంపిడిఓ శ్రీనివాసులు ఆధ్వర ం యలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి పాల్గొని ప్రసంగించారు. జాతీయ త్రివర్ణ పతాక రూపకర్త, స్వాతంత్ర్య సమరయోధులు పింగళి వెంకయ్య, ఆంధ్ర నాటక పితామహుడు బళ్లారి రాఘవ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించి వారికి ఘనంగానివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడతూ.. పింగళి వెంకయ్య కుటుంబానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి 75 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించారని, పింగళి వెంకయ్యకు భారతరత్న అవార్డు కూడా ఇవ్వాలని ప్రధాన మంత్రి మోదీని కోరారన్నారు. పింగళి వెంకయ్య, బళ్లారి రాఘవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కణేకల్ పట్టణ, మండల కన్వీనర్లు, తిమ్మస ముద్రం కేశ వరె డ్డి, ఆలూరు చిక్కన్న, రాయదుర్గం మార్కెట్ యార్డుచైర్మన్ ఉషారాణి, ఎంపిపి సంధ్య, వైస్ ఎంపిపి నీలావతి, జెడ్పిటిసి పద్మావతి, వైస్ చైర్మన్ యండ్రకాయల వండ్రప్ప, కోఆప్షన్ సభ్యులు శర్మాస్‌వలి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు సచివాలయ అధికారులు సిబ్బంది, పింఛన్ దారులు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నాం

- రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

మాట్లాడుతున్న రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి

పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

కనగానపల్లి, ఆగస్టు 2 ప్రభాతవార్త

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని, రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం వద్ద నూతన పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత టీడీపీ హయాంలో పచ్చ కండువాలు వేసుకున్న వారికే సంక్షేమ పథకాలు అందించే వారని, అవి కూడా అరకొరగా 1000 మాత్రమే అందించే వారని, ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలకు అతీతంగా సచివాలయ వ్యవస్థ ద్వారా ఆ పార్టీ.. ఈ పార్టీ అని లేకుండా అర్హుడైతే చాలు అన్ని పథకాలు వారికి అందుతున్నాయని వారు అన్నారు. అలాగే సీఎం జగన్ మోహన్‌రెడ్డి 23 మంది ఎమ్మెల్యేలు ఉన్న తెలుగు దేశం పార్టీ వారికి కూడా అన్ని పథకాలు లబ్ది చేకూరుతున్నాయని ముఖ్యంగా రైతు భరోసా ఉచిత విద్యుత్ లాంటివి అందుతున్నాయని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాల దర్శక పాలన అందిస్తున్నారన్నారు. ఈ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి దళారి వ్యవస్థ లేకుండా నేరుగా లబ్దిదారునికి చేరుతు న్నాయన్నారు. దాదాపు 3 సంవత్సరాల్లో ఒక్కొ కుటుంబానికి 1.5 లక్షలు లబ్ది చేకూర్చారన్నారు. ఇది ప్రజలు గమనించాలన్నారు ఇలాంటి ప్రభుత్వానికి, జగన్‌మోహన్‌రెడ్డికి ఎల్లవేళలా అండగా ఉండాలన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మామి ళ్లపల్లి అమర్‌నాథ్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు వలగొండ భాస్కర్, జడ్పి టిసి మారుతిప్రసాద్, ఎంపిపి భాగ్యమ్మ, డైరెక్టర్లు దాసరి ప్రభాకర్, కర్రారామలింగా రెడ్డి, సర్పంచులు దిగువింటి దాసిరెడ్డి రామకృష్ణరెడ్డి, నామాల నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పింగళి వెంకయ్య తెలుగువారు కావడం తెలుగు జాతికే గర్వకారణం - నగరమేయర్ వసీం

మాట్లాడుతున్న మేయర్ వసీం

అనంతపురం, ఆగస్టు 2 ప్రభాతవార్త

జాతీయ జెండా తయారు చేసిన పింగళి వెంకయ్య తెలుగు వారు కావడం తెలుగు జాతికే గర్వకారణమని నగర మేయర్ మహ్మద్ వసీం కొనియాడారు. జెండా రూపకర్త పింగళి వెంకయ్య శత జయంతి వేడుకలను పురస్క రించుకుని ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వేడుకలు నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించనున్నారు. కార్యక్రమంలో నగర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, కొగటం విజయ భాస్కర్‌రెడ్డి, కమిషనర్ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భ ంగా పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మహ్మద్ వసీం మాట్లాడుతూ.. స్వాతంత్ర్య యోధునిగా జాతీయ జెండా రూపకర్తగా పింగళి వెంకయ్య, చేసిన కృషి మరువలేనిదన్నారు. దేశంలో ఎందరో మహనీయులు ఉన్నాజాతీయ జెండా రూపకర్తగా జాతిపిత మహాత్మా గాంధీ పింగళి వెంకయ్య అవకాశం ఇవ్వడం వారి పట్ల ఉన్న నమ్మకానికి నిదర్శనమన్నారు. అన్ని మతాలను గౌరవిస్తూ పింగళి వెంకయ్య జాతీయ జెండాను తయారు చేయడం ఆయనలోని జాతీయ భావాన్ని తెలియజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు అనిల్‌కు మార్, సంపంగి రామాంజినేయులు, కమల్ భూ షణ్, సైఫుల్లా బేగ్, శేఖర్ బాబు, బాబాఫకృద్దీన్, నరసింహులు, ఈఈ రామ్మోహన్‌రెడ్డి, సతీష్, నాయకులుచింతకుంట మధు, చిన్నా, పలువురు డిఈలు అధికారులు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో అధిక కేసులు డిస్పోజల్ చేయించండి

- అనంతపురం రేంజ్ డిఐజి ఎం.రవిప్రకాష్ - అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీలు, డిఎస్పీలతో టెలీ కాన్ఫరెన్స్

అనంతపురం క్రైం, ఆగస్టు 2 ప్రభాతవార్త

ఈ నెల 13న జరిగే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో అధిక కేసులు డిస్పోజల్ అయ్యేలా చూడాలని అనంతపురం రేంజ్ డిఐజి ఎం.రవిప్రకాష్ ఆదేశించారు. అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల ఎస్పీలు, డిఎస్పీలతో ఆయన ఈ రోజు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. లోక్ అదాలత్ కాంపౌండబుల్ కేసులు, క్రిమినల్ కేసులు, కుటుంబ తగాదాలు, న్యూసెన్స్ కేసులు, గుట్కా, శ్యాండ్ కేసులు పరిష్కారమయ్యే దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలు కూడా ఈ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతపురం జిల్లా ఎస్పీ వక్కిరప్పకాగినెల్లి, శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ సింగ్, రెండు జిల్లాల డిస్పీలు ఆయా పోలీసు కార్యాలయాల నుంచి పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు

- ఎమ్మెల్యే వైవిఆర్

గర్భవతులకు పౌష్టికాహారాన్ని ఎమ్మెల్యే అందచేస్తున్న దృశ్యం

గుత్తి, ఆగస్టు 2 ప్రభాతవార్త

రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ది చేకూర్చేందుకు సంక్షేమ పథకాలు తమ ప్రభుత్వం అమలు చేస్తోందని ఎమ్మెల్యే వై.వెంకట రామిరెడ్డి పేర్కొన్నారు. గుత్తి ఆర్ఎస్ లోని 7వవార్డు పరిధిలో మంగళవారం చైర్‌పర్సన్ వస్నూర్‌బీ, వైస్‌చైర్మన్లు పద్మల తారెడ్డి, వరలక్ష్మి, జిల్లా కబడ్డీ అసోసి యేషన్ అధ్యక్షులు మంజునాథరెడ్డితో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అంగన్‌వాడి కేంద్రం వద్ద గర్భవతులకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారికి అందుతున్న ప్రభుత్వ సౌకర్యాల గురించి ఆరా తీశారు. అదేవిధంగా నూతనంగా మంజూరైన వివిధ రకాల ఫించన్లు లబ్దిదారులకు అందచేశారు. పక్కా గృహాల నిర్మాణాల కోసం ప్రభుత్వ పరంగా చేయూత ఇస్తున్నారని వాటిని సద్వినియోగం చేసుకుని లబ్దిదారులు గృహాలు వేగవంతం చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ఇంటింటా ఆయన ప్రజలకు వివరిం చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ గంగిరెడ్డి, డిఇ ఇంతియాజ్ అలి, పార్టీ ఇన్‌చార్జ్ శ్రీనివా సరెడ్డి, పట్టణ కన్వీనర్ హుసేన్ పీరా, కౌన్సిలర్ వరదరాజులు, ఖాజాఖాన్, సులోచన, లక్ష్మీరాణి, ఫారుక్, జిల్లా నాయకులు రాజ్‌కుమార్‌రెడ్డి, గురుప్రసాద్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సివి రంగారెడ్డి, మురళి, హరనాథ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నూతన ఫించన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కేతిరెడ్డి

నూతన ఫించన్లు అందచేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

తాడిపత్రిటౌన్, ఆగస్టు 2 ప్రభాతవార్త

పట్టణంలోని సుంకుల మ్మ పాలెంలో ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన ఫించన్లను మంగళవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పంపిణీ చేశారు. ఇందులో భాగంగా మంజూ రైన వితంతు, వికలాంగ, వృద్ధాప్య ఫించన్లను ఆయా లబ్దిదారులకు ఎమ్మెల్యే స్వయంగా అందచేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రంగనాథరెడ్డి, మైనార్టీ నాయకులు ఫయాజ్‌బాష, వంగనూరు సూరి, నందలపాడు ఇన్‌చార్జ్ నాగభూషణం, కౌన్సిలర్ రాఘవేంద్రప్రసాద్, ఆర్‌సి ఓబుళరెడ్డి, మాజీ కౌన్సిలర్ బాబు, డివి కుమార్, వరదయ్య, వైకాపా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఆలూరు విరాట్ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో షెడ్డు నిర్మాణం

నూతన షెడ్డును ప్రారంభిస్తున్న ఆలూరు విరాట్

కుమారునికి కేక్ తినిపిస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, ఆగస్టు 2 ప్రభాతవార్త

.శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ఆలూరు సాంబశివారెడ్డి తనయుడు ఆలూరు విరాట్ పుట్టిన రోజు సందర్భంగా జిల్లా కేంద్రమైన ప్రభుత్వ ఆసుపత్రిలో పేద ప్రజల కోసం షెడ్డు నిర్మించి దాతృత్వం చాటుకున్నారు. ఆలూరు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో వచ్చే ప్రజలకు సౌకర్యం నిమిత్తం రేకుల షెడ్డును నిర్మించారు. దీనిని అనంత పురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, రాష్ట్ర పాఠశాల విద్యా నియంత్రణ కమిషన్ ఆలూరు సాంబశివా రెడ్డిలు మంగళ వారం ప్రారంభించారు.

అనంతరం పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడు తూ.. పుట్టిన రోజు వేడుకలంటే ఆర్భాటాలకు వెళ్లకుండా శింగనమల ఎమ్మె ల్యే జొన్నలగడ్డ పద్మావతి, ఆలూరు సాంబశివారెడ్డి దంపతులు తన కుమారుడి పుట్టిన రోజు సందర్భంగా ప్రతి సంవత్సరం ఏదో ఒక సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినం దనీయమని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి మాట్లాడు తూ.. దేవుని దీవెనలు, ప్రజల దీవెనలు తనయుడు ఆలూరు విరాట్‌పై ఉండాలని ఆలూరు దంపతులు కోరుకున్నారు.

పేదవారిని గుండెల్లోపెట్టుకున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి

రాప్తాడు నియోజకవర్గానికి 1961 కొత్తపింఛన్లు మంజూరు - పింఛనుతో ఆర్థిక భరోసా !! యంఎల్ఎ తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

పింఛన్లు పంపిణీ చేస్తూన్న యంయల్ఎ తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

ఆత్మకూరు ఆగష్టు 2 ప్రభాతవార్త

పేదవారిని గుండెల్లోపెట్టుకున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని, వృద్ధులు,వితంతువులు,వికలాంగులు,ఒంటరి మహిళల జీవనానికి ఆర్థిక భరోసా కల్పించి,వారి ముఖంలో చిరునవ్వే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పనిచేస్తూన్నారని రాప్తాడు నియోజవర్గ ఎంఎల్ఎ తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు.కొత్తగా మంజూరైన పింఛన్లను లబ్దిదారులకు పండగ వాతావరణంలో అందజేశారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఆవరణంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి యంయల్ఎ ప్రకాష్‌రెడ్డి,జిల్లా పరిషత్ ఛైర్మెన్ బోయ గిరిజమ్మ ముఖ్య అతిథులుగా హాజరైన్నారు.ఈ సందర్భంగా య ంయల్ఎ మాట్లాడుతూ రాప్తా డు నియోజకవర్గంలో కొత్తగా 1961 పింఛన్లు మంజూరు చేశామన్నారు. అనంతపురం రూరల్లో 608,ఆత్మకూ రులో 272,కనగానపల్లికి 336,చెన్నే కొత్తపల్లి 334,రామగిరిలో 176,రాప్తాడులో 235,కొత్త పింఛన్లు మంజూరైయ్యాని తెలియజేశారు.తెల్లవారితేనే ఇంటికి వచ్చి పింఛను ఇచ్చిన ప్రభుత్వం గతంలో ఎప్పుడైన చూశామా?అని ప్రశ్నించారు.1వ తేది వచ్చింద ంటే చాలు తెల్లవారగానే ఇంటి తలుపు తట్టి అవ్వా,తాతా,అక్కా అంటూ వాలంటీర్లు పింఛన్లు డబ్బు ఇచ్చి పోతున్నా రన్నారు.పింఛన్లు కోసం ప్రతినెలా 1500 కోట్లు రూపాయాలు ఖర్చుచేస్తున్నా మన్నారు.ముఖ్యమంత్రి పేదలను గుండేల్లో పెట్టుకుని సంక్షేమ పథకాలును అమలు చేస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంల్లో 63 లక్షల మంది లబ్దిదారులకు పింఛన్లు ఇస్తూన్న ప్రభుత్వం దేశంలో ఎక్కడాలేదన్నారు.43 లక్షల మంది పిల్లల చదువుల కోసం తల్లులకు డబ్బులిచ్చిన ప్రభుత్వం మరెక్కడా చూడలేద న్నారు. 30 లక్షల మంది మహిళలకు ఇళ్ళుపట్టాలు ఇచ్చిన ప్రభుత్వం దేశంలో ఎక్కడలేదని,60 లక్షల మంది రైతులకు 1.28 కోట్ల రూపాయలును వివిధ పథకాల ద్వారా రైతులకు అందజేశామన్నారు. ఇవన్నీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలోని ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే సాధ్యమైతుందని కొనియాడారు. పేదలను ఇబ్బంది పెట్టిన చంద్రబాబు నాయుడు బీసీలను బుల్డోజర్ కి ంద వేసి తొక్కుతాని,గతంలో చంద్రబాబు బెదరిం చారని, ఎస్సీ కుటుంబాలల్లో ఎవ్వరైన పుట్టాలని అనుకుంటారి? అని మాట్లాడారని, మైనార్టీలను చిన్నచూపు చూశారని యం, యల్,ఎ ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. వారిది దోపిడి ప్రభుత్వమని,మాది సేవ ప్రభుత్వమన్నారు .తెలుగుదేశం ప్రభుత్వ హయంలో టీడీపి నాయకులు,కార్యకర్తల దోపడి ఉండేదని,ఎవ్వరి చేతనైన కాడికి వారు దోచుకున్నారని మండిపడ్డారు.మా ప్రభుత్వం మాపార్టీ నాయకులు, కార్యకర్తలు సేవచేస్తున్నారురని కొనియాడారు. అప్పటికి పరిపాల నకు,ఇప్పటి పరిపాలనుగమ నించాలని ప్రజలను కోరా రు.సంక్షేమ పథకాలు పూర్తిస్తా యిలో అమలువుతు న్నరాష్ట్రం దేశంలో ఏదైనా ఉందా అంటే అది ఆంధ్రప్రదేశ్ మాత్రమేన న్నారు.ఇచ్చిన ప్రతి ఇంటికి పెద్దకొడుకులా తోడుగా నిలిచారన్నారు.బలహీన వర్గాల ఆశాజ్యోతి వైఎస్ జగన్మోహ న్‌రెడ్డి మరో మారు దీవించాలని విజ్ఞప్తిచేశారు.సచివాలయ ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే రెగ్యులరైజ్ చేయడంతో కృతజ్ఞతగా ఆత్మకూరు మండలంలోని సచివాలయం ఉద్యోగులు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో యం పిపి హేమలత,వైస్ యంపిపి నీలమ ,యం,పి,డి,ఓ రామాంజినేయులు ,తహశీల్దారు నాగభూషణ, ఆత్మకూరు సర్పంచ్ వరలక్ష్మి మండల కన్వీనర్లు, సర్పంచులు, మండల నాయకులు,కార్యకర్తలు, అధికారులు సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఉధృతంగా ప్రవహిస్తున్న పుల్లేటివాగు

- కోతకు గురైన తంబళ్ళపల్లి-నీలూరు మధ్యనున్న రోడ్డు

కోతకు గురైన తంబళ్ళపల్లి-నీలూరు రోడ్డు.

నీటమునిగిన పంట పొలాలు.

పామిడి, ఆగస్టు 02 ప్రభాతవార్త

పామిడి మండలంలో రెండ్రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పుల్లేటివాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో తంబ ళ్ళపల్లి-నీలూరు మధ్యనున్న రోడ్డు కోతకు గురై పైపులన్నీ నీటి ప్రవాహంలో కొట్టుకుపోయాయి. ఫలితంగా ఆయాగ్రామాల మ ధ్య రాకపోకలు నిలిచిపోవటంతో ప్రజ లు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. నిత్యవసర సరుకులు, వైద్య సేవలు, ఏ చిన్న అవసరమొచ్చినా ప్రజలు మండల కేంద్రమైన పామిడికి రావాల్సిందే. ఈక్రమంలో పుల్లేటివాగు ఉధృతంగా ప్రవహిస్తుండటం నీటి ప్రవాహానికి రోడ్డు కోతకు గురికావటంతో మా పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని వాపోతు న్నారు. 2017లో ఇలాంటి పరిస్థితి ఉత్పన్నమవ్వగా అప్పటి అధికారులు వాగులో నీరు ప్రవహించటానికి పైపులు వేసి పైన మట్టిని వేస్తూ తాత్కా లికంగా రాకపోకలు సాగించటానికి రోడ్డు ఏర్పాటు చేశారని ప్రస్తుతం పుల్లేటివాగు ఉధృతంగా ప్రవహిస్తుండటం ద్వార రోడ్డు ధ్వంసమై పైపులు నీటిలో కొట్టుకుపోయాయని దీంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోవటంతో దిక్కుతోచని విధంగా తయారైం దన్నారు. సంబందిత అధికారులు నీటి ప్రవా హానికి కోతకు గురైన రోడ్డును పరిశీలించి భవిష్యత్తులో ఎలాంటి వరదలొచ్చినా ధ్వంసం కాకుండా రోడ్డును నిర్మించి సమస్యకు శాశ్వత పరిష్కారా న్ని చూపించాల్సిన అవసరం ఎంతైనావుందన్నారు. ఇదిలావుండగా నీలూరు, దేవరపల్లి, వివిధ గ్రామాల్లో పంట పొలాలు నీటమునిగాయి. భారీ వర్షాల కారణంగా వివిధ గ్రామాల్లోని పంట పొలాల్లో నీరు ప్రవహిస్తుండటం కారణంగా పంటలు పూర్తిగా నీటమునిగాయని వెంటనే అధికారులు పరిశీలించి జరిగిన నష్టాన్ని ప్రభుత్వానికి నివేదించి నష్ట పరిహారాన్ని అందించాలని రైతన్నలు కోరుతున్నారు.

ఏం తల్లీ సంక్షేమ పథకాలు అందుతున్నాయా

- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

పెద్దపప్పూరు, ఆగస్టు 2 ప్రభాతవార్త

ఏమమ్మా ఏం తల్లీ ప్రభుత్వం అందచేస్తున్న సంక్షేమ పథకాలు కుటుంబానికి అందుతున్నాయా అంటూ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. మండలంలోని పసలూరు, కమ్మవారిపల్లి గ్రామాల్లో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా అంటూ అడిగి తెలుసుకున్నారు. అలాగే వాలంటీర్లు అందుబాటులో వుంటున్నారా సచివాల యం సిబ్బ ంది బాగా పని చేస్తున్నారా అంటూ ప్రశ్నించారు. అనంతరం గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామల్లో డ్రైనేజి సమస్యల కారణంగా ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. గతంలో ఫించన్ తీసుకోవడానికి చాలా ఇబ్బందులు పడ్డామని ప్రస్తుతం వాలంటీర్లు 1వతేదీ ఉదయాన్నే ఇంటి వద్దకు వచ్చి ఫించన్ అందచేస్తున్నారని వారు సంతోషం వ్యక్తం చేశారు. అమ్మఒడి పథకం వల్ల పిల్లలను పనులకు పంపకుండా చదివించుకుంటున్నామని గ్రామస్తులు కొంతమంది ఆయన దృష్టికి తీసుకొచ్చారు. జగన్ ప్రభుత్వం పేదలకు అండగా వుంటుందని సంక్షే మ పథకాలు ప్రధాన ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోం దని ఆయన గ్రామస్తులకు తెలియ చేశారు. ఈ కార్య క్రమంలో ఎంపిపి రామ్మూర్తిరెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి, జిల్లా పార ్లమెంటరీ ప్రధాన కార్యదర్శి రవిప్రసాద్‌రెడ్డి, ఎంపిటిసి అనిల్‌కుమార్‌రెడ్డి, ముచ్చుకో